సిటీటైమ్స్ తెలుగు దినపత్రిక

హైదరాబాద్ (తేదీ) 31-01-2026 (వారం) శనివారం | సంపుటి: 25 | సంచిక:31 | | పేజీలు 10 | వెల రూ.3 |

Epaper Hyderabad | Adilabad | Rangareddy | Nalgonda | Medak | Mahaboobnagar | Karimnagar | Warangal | Khammam | Nizamabad citytimesdaily.com

## క్యూబాకు చమురు విక్రయిస్తే

### .. టారిఫ్‌లు విధిస్తా: ట్రంప్ హెచ్చరికలు



సిటీటైమ్స్ , నెట్‌వర్క్ ;

క్యూబా లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ దేశానికి చమురు విక్రయించే ఏ దేశంపైనైనా టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులపై ఆయన సంతకం కూడా చేశారు.

» 2లో

## సిగాచి ప్రమాద బాధితులకు పరిహారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీరుపై హైకోర్టు అసహనం



హైదరాబాద్ జనవరి 30 (సిటీటైమ్స్) ;

సిగాచి ప్రమాద బాధితులకు పరిహారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీరుపై తెలంగాణ హైకోర్టు మరోసారి అసహనం వ్యక్తంచేసింది.

» 2లో

## హార్వర్డ్ యూనివర్సిటీలో లీడర్‌షిప్ కోర్సు పూర్తి చేసిన సీఎం రేవంత్

సిటీటైమ్స్, నెట్‌వర్క్ ;

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీలోని 'కెనెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్'లో లీడర్‌షిప్ కోర్సు పూర్తి చేశారు. హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ నుంచి సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ నెల 25 నుంచి 30 వరకు 'లీడర్‌షిప్ ఫర్ ది ట్వంటీ ఫస్ట్ సెంచరీ' పేరిట నిర్వహించిన తరగతులకు ఆయన హాజరయ్యారు. ఈ విషయాన్ని సీఎం ఎక్స్‌లో పంచుకున్నారు. 20 దేశాల నుంచి వచ్చిన 60 మంది విద్యార్థులతో కలిసి తరగతులకు హాజరైనట్లు.. టీచర్స్, తోటి



విద్యార్థుల నుంచి ఎంతో నేర్చున్నట్లు తెలిపారు.

## కేసీఆర్‌పై సిట్ పట్టు

### ... నందినగర్‌లో విచారణకు హాజరు కావాలి

- ఫోన్ ట్యాపింగ్ కేసులో 160 సీఆర్పీసీ కింద రెండో నోటీసు
- ఎర్రవల్లి అభ్యర్థన తిరస్కరణ... హైదరాబాద్ నివాసంలోనే విచారణ
- ఫిబ్రవరి 1 మధ్యాహ్నం 3 గంటలకు హాజరుకావాలని స్పష్టం
- కేటీఆర్, హరీష్ రావులతో కేసీఆర్ కీలక సమావేశం



హైదరాబాద్, జనవరి 30 (సిటీటైమ్స్):

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దూకుడు పెంచింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సీఆర్పీసీ సెక్షన్ 160 కింద సిట్ మరోసారి నోటీసులు జారీ చేసింది. విచారణకు తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేస్తూ, ఫిబ్రవరి 1 (ఆదివారం) మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం లోనే విచారణ జరుగుతుందని సిట్ అధికారులు తెలియజేశారు. ఈ మేరకు నందినగర్ చిరునామాకు నోటీసులను అధికారులు అంటించారు. ఎన్నికల అఫిడవిట్, శాసనసభ అధికారిక రికార్డుల్లో కేసీఆర్ నివాసంగా నందినగర్ చిరునామానే నమోదై ఉండటంతో అక్కడే విచారణ చేపట్టాలని నిర్ణయించినట్లు సిట్ స్పష్టం చేసింది. ఇదివరకే ఈ కేసులో విచారణకు హాజరుకావాలంటూ సిట్ నోటీసులు జారీ చేయగా, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్నందున మరో తేదీ ఇవ్వాలని కేసీఆర్ కోరారు. దీనికి సిట్ సానుకూలంగా స్పందించి సమయమిచ్చిన నేపథ్యంలో, తాజాగా రెండో విడత నోటీసులు అందజేసింది. అయితే తనను సిద్ధిపేట జిల్లా ఎర్రవల్లి నివాసంలో విచారించాలని కేసీఆర్ చేసిన విజ్ఞప్తిని సిట్ తిరస్కరించింది.

తరువాయి 2లో



# వనాలకు వనదేవతలు

- నేడు వనప్రవేశ ఘట్టంతో పరిపూర్ణమవుతున్న సమ్మక్క–సారలమ్మ మహాజాతర
- మూడు రోజుల భక్తిస్రవంతికి నేడు సంప్రదాయ ముగింపు
- గద్దెల వద్ద చివరి దర్శనానికి పోటెత్తిన లక్షలాది భక్తులు
- బంగారం, జుట్టు, కోడిపుంజులతో అమ్మవార్లకు మొక్కులు
- ఆదివాసీ ఆచారాల నడుమ పవిత్ర వనప్రవేశ ఘట్టం

మేడారం, జనవరి 30 (సిటీటైమ్స్) :

అరణ్యమే ఆలయంగా, విశ్వాసమే విధానంగా తరతరాలుగా కొనసాగుతున్న సమ్మక్క-సారలమ్మ మహాజాతర నేడు అత్యంత పవిత్రమైన వనప్రవేశ ఘట్టంతో పరిపూర్ణతను చేరుకుంటోంది. బుధవారం సారలమ్మ-గోవిందరాజు-పగిడిద్దరాజుల ఆగమనంతో మొదలైన మహాజాతర, గురువారం సమ్మక్క తల్లి గద్దెలకు చేరుకోవడంతో పరాకాష్ఠకు చేరగా, మూడు రోజులుగా కోట్లాది భక్తుల భక్తి, మొక్కులు, ప్రార్థనలతో మారుమోగిన మేడారం అరణ్యం నేడు ఆధ్యాత్మిక నిశ్శబ్దాన్ని సంతరించుకోబోతోంది. గద్దెలపై కొలువైన వనదేవతలు భక్తులకు చివరి దర్శనం ఇచ్చి వనంలోకి వెళ్లనున్న నేపథ్యంలో మేడారం పరిసరాలు భావోద్వేగాలతో నిండిపోయాయి.

* గద్దెల వద్ద చివరి దర్శనానికి వెల్లువెత్తిన భక్తజనం

జాతర ప్రారంభం నుంచి సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద భక్తుల రాక నిరంతరం కొనసాగింది. నేడు వనప్రవేశం జరగనున్న నేపథ్యంలో తెల్లవారుజామున నుంచే గద్దెల వద్ద భక్తుల సందడి పెరిగింది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తమ కుటుంబాలతో కలిసి చివరి దర్శనం చేసుకుని అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. "జై సమ్మక్క... జై సారలమ్మ" నినాదాలతో అరణ్యం మారుమోగింది.

తరువాయి 3లో

## కేసీఆర్ నీటిని ఒడిసిపట్టిండు

### .. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి విడిచిపెట్టిండు

—— ఏపీ పాలకులతో కలిసి తెలంగాణకు జలద్రోహం చేస్తున్న రేవంత్‌రెడ్డి

——మండిపడ్డ మాజీ మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్ జనవరి 30 (సిటీటైమ్స్):

బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నీటిని ఒడిసిపట్టిండ్రని, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి విడిచిపెట్టిండని మాజీ మంత్రి హరీష్‌రావు మండిపడ్డారు.



తరువాయి 2లో

## అరచేతితో సూర్యకాంతిని ఆపలేరు

### ... అలాగే కేసీఆర్ చేసిన అభివృద్ధిని దాచలేరు

–కాంగ్రెస్ సర్కార్ డైవర్షన్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్ జనవరి 30 (సిటీటైమ్స్ );

`10కాంగ్రెస్ సర్కార్ డైవర్షన్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు.



తరువాయి 2లో

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై స్పీకర్ విచారణ



» 2లో

## శిల్పారామంలో గాంధీ శిల్ప బజార్‌కు సందర్శకుల తాకిడి



- చత్తీస్‌గఢ్ హస్తకళలకు నగరవాసుల నుంచి విశేష స్పందన
- కథక్, కూచిపూడి నృత్యాలతో సాంస్కృతిక శోభ

» 2లో

## ఆరోగ్య సంరక్షణకు హైటెక్ టచ్

### ... ఆరోగ్యశ్రీ డయాలిసిస్ కేంద్రంలో ఏఐ అమలు

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగి భద్రత, చికిత్స నాణ్యతకు సాంకేతిక మైలురాయి
- కొండాపూర్ ఏరియా హాస్పిటల్‌లో యాక్సెస్ జెనీ AIoT ప్లాట్‌ఫామ్ విజయవంతం
- ముఖ గుర్తింపు, రియల్‌టైం పర్యవేక్షణతో చికిత్సలో పారదర్శకత



ప్రభుత్వ ఆరోగ్య సేవలకు హైటెక్ ముద్ర పడింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొండాపూర్ ఏరియా హాస్పిటల్‌లో పీపీపీ విధానంలో నిర్వహిస్తున్న డయాలిసిస్ కేంద్రంలో అత్యాధునిక ఏఐ ఆధారిత యాక్సెస్ జెనీ AIoT వీడియో అనలిటిక్స్ ప్లాట్‌ఫామ్‌ను బ్లూ క్లౌడ్ సాఫ్‌టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ విజయవంతంగా అమలు చేసింది. కార్యాచరణ, భద్రత, పనితీరు ప్రమాణాలపై సమగ్ర పరిశీలన అనంతరం ఈ వ్యవస్థ పూర్తిస్థాయిలో పనిచేయడానికి సిద్ధంగా ఉందని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ అధికారికంగా ధృవీకరించింది. ఈ ఏఐ వ్యవస్థ ద్వారా కేంద్రంలో సిబ్బంది, రోగుల ప్రవేశ-నిష్క్రమణను ఖచ్చితంగా పర్యవేక్షించడం, ముఖ గుర్తింపు ఆధారంగా రోగుల నిర్ధారణ చేయడం, చికిత్స సమయంలో కదలికలను విశ్లేషించడం వంటి కీలక అంశాలు అమలులోకి వచ్చాయి.

తరువాయి 2లో

## నీటి హక్కులపై వెనకడుగు లేదు

### ... పోలవరం–నల్లమల సాగర్‌కు తెలంగాణ ఘాటైన నిరాకరణ

- కేంద్ర జలసంఘం కీలక భేటీలో స్పష్టత... అనుమతులు లేవని తేల్చిన సీడబ్ల్యూసీ
- బనకచర్ల–నల్లమల సాగర్ ప్రతిపాదనలకు డీపీఆర్‌కూ గ్రీన్‌సిగ్నల్ లేదు
- కృష్ణ–గోదావరి నీళ్లలో ఒక్క చుక్క కూడా వదులుకోం: ఉత్తమ్ కుమార్ రెడ్డి
- నీటి హక్కుల కోసం ఎంతదూరమైనా పోరాటం: రాష్ట్ర ప్రభుత్వ స్పష్టం
- బీఆర్ఎస్ పాలనలోనే నీటి వాటాల్లో తెలంగాణకు నష్టం: మంత్రి ఆరోపణ



హైదరాబాద్, (సిటీటైమ్స్):

తెలంగాణ నదీజల హక్కుల విషయంలో రాష్ట్రం ఎలాంటి వెనకడుగు వేయబోదని, పోలవరం-బనకచర్ల (నల్లమల సాగర్) లింక్ ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి అనుమతులు లేవని కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) స్పష్టంగా తేల్చిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన కీలక సమావేశంలో తెలంగాణ అధికారులు రాష్ట్ర ప్రయోజనాలను బలంగా వినిపించారని, ప్రీ-ఫీజిబిలిటీ నివేదిక వరకు మాత్రమే చర్చలు జరిగాయని, డీపీఆర్‌కు కూడా అనుమతి ఇవ్వలేదని సీడబ్ల్యూసీ స్పష్టం చేసినట్లు రాష్ట్ర నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

కృష్ణ, గోదావరి నదీజలాల్లో తెలంగాణ వాటాను కాపాడుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని, ఒక్క చుక్క నీటినీ వదులుకోబోమని ఆయన తేల్చి చెప్పారు. పోలవరం-నల్లమల సాగర్ తరహా ప్రతిపాదనల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగే ఎలాంటి నిర్ణయాలకూ అవకాశం లేదని ఈ భేటీ స్పష్టంగా చెప్పిందన్నారు. గతంలోనూ కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఈ విషయాన్ని లిఖితపూర్వకంగా వెల్లడించినట్లు గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనలో నీటి వాటాల విషయంలో తెలంగాణకు తీవ్ర నష్టం జరిగిందని మంత్రి ఆరోపించారు.

తరువాయి 2లో

## గిరిజన విద్యకు చారిత్రక అడుగు

### ... సమ్మక్క–సారలమ్మ పేరుతో సెంట్రల్ యూనివర్సిటీ



- రూ. 890 కోట్లతో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ
- ములుగు కేంద్రంగా విశ్వవిద్యాలయం ఏర్పాటు
- త్వరలో ప్రధాని మోదీ భూమిపూజ
- మేడారం జాతర వేదికగా కేంద్ర మంత్రి జుయల్ ఓరం ప్రకటన

మేడారం, జనవరి 30 (సిటీటైమ్స్):

తెలంగాణ గిరిజనుల విద్యా భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే చారిత్రక నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. సమ్మక్క-సారలమ్మ పేరుతో రూ.890 కోట్ల వ్యయంతో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జుయల్ ఓరం వెల్లడించారు. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర వేదికగా వెలువడిన ఈ ప్రకటన, గిరిజన యువతకు జాతీయ స్థాయి ఉన్నత విద్య అవకాశాలు అందించనుంది. ములుగు జిల్లాను కేంద్రంగా ఏర్పాటు కానున్న ఈ విశ్వవిద్యాలయానికి ప్రధాని నరేంద్ర మోదీ త్వరలో భూమిపూజ చేయనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.

తరువాయి 2లో

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై స్పీకర్ విచారణ

హైదరాబాద్ జనవరి 30 (సిటీటైమ్స్) ;

హైదరాబాద్, సిటీటైమ్స్ :

భారత వాయుసేనకు చెందిన సూర్యకిరణ్ ఏరోబాటిక్ బృందం ఆధ్వర్యంలో బేగంపేట విమానాశ్రయంలో వింగ్స్ ఇండియా-2026 విమానయాన ప్రదర్శన మూడోరోజు కొనసాగుతోంది. ఆకాశంలో విహరిస్తూ భారీ శబ్దం, పొగతో విమానాలతో చేసే విన్యాసాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ఈ ప్రదర్శనను తిలకించేందుకు సందర్శకులు భారీగా తరలివచ్చారు.



# ఆరోగ్య సంరక్షణకు హైటెక్ టచ్

మొదటి పేజి తరువాయి

స్పర్శరహిత ముఖ గుర్తింపు విధానం ద్వారా రోగి గుర్తింపులో పొరపాట్లు తగ్గి, నమోదు ప్రక్రియ వేగవంతమవడంతో పాటు సున్నితమైన వైద్య సమాచారానికి భద్రత మరింత పెరిగింది. డయాలిసిస్ యంత్రాలతో అనుసంధానమైన ఈ ప్లాట్‌ఫామ్ రక్తపోటు, గుండె స్పందన వంటి ఆరోగ్య పరామితులను తక్షణమే నమోదు చేసి విశ్లేషించడం ద్వారా వైద్య సిబ్బందికి వేగంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం కల్పిస్తోంది. వీడియో ఫీడ్లు, క్లినికల్ డేటాను అత్యున్నత భద్రతా ప్రమాణాలతో భద్రపరచడంతో పాటు ఆరోగ్యశ్రీ SAS వ్యవస్థతో సురక్షిత API అనుసంధానం ద్వారా డేటా మార్పిడి సులభమైంది. పతనాల గుర్తింపు, గుంపుల హెచ్చరికలు, అగ్ని–పొగ గుర్తింపు, అనుమానాస్పద ప్రవర్తన గుర్తింపు వంటి స్మార్ట్ ఫీచర్లు రోగులు, సిబ్బందికి మరింత సురక్షిత వాతావరణాన్ని అందిస్తున్నాయి. ఈ సందర్భంగా బ్లూ క్లౌడ్ సాఫ్‌టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ గ్రూప్ చైర్మన్ తేజేష్ కొడాలి మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతతో ప్రభుత్వ ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ప్లాట్‌ఫామ్‌ను రూపొందించామని, రాబోయే రోజుల్లో కూడా రోగి భద్రత, కార్యాచరణ సామర్థ్యం, వైద్య ఫలితాల మెరుగుదల దిశగా నవీనత కొనసాగిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డిజిటల్ మార్పుకు ఇది కీలక అడుగుగా వైద్య వర్గాలు భావిస్తున్నాయి.




# గిరిజన విద్యకు చారిత్రక అడుగు



మొదటి పేజి తరువాయి

దేశవ్యాప్తంగా గిరిజనుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జుయల్ ఓరం పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకే మేడారం జాతరకు హాజరయ్యానని తెలిపారు. సమ్మక్క-సారలమ్మ జాతర దేశంలోని అన్ని వర్గాలు కలిసి జరుపుకునే అరుదైన గిరిజన పండుగగా, మహా కుంభమేళాకు ఏమాత్రం తీసిపోని విశిష్టత కలిగిన వేడుకగా కొనియాడారు. ఈ ప్రాంతానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా కేంద్రం పనిచేస్తోందని స్పష్టం చేశారు. గిరిజనుల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం కేంద్ర ప్రభుత్వం భారీ స్థాయిలో నిధులు వెచ్చిస్తున్నట్లు మంత్రి వివరించారు. ధర్తీ ఆబా గిరిజన గ్రామ వికాస్ అభియాన్ కింద లక్ష కోట్ల రూపాయలు, పీఎం జన్‌మన్ పథకం కింద రూ.24 వేల కోట్లను దేశవ్యాప్తంగా కేటాయించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటికే 23 ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇదే సమయంలో సమ్మక్క-సారలమ్మ పేరుతో ఏర్పాటు కానున్న సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ పనులు ఇప్పటికే ప్రారంభమైనట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. విశ్వవిద్యాలయానికి అవసరమైన భూమిని తెలంగాణ ప్రభుత్వం అందించిందని తెలిపారు. గిరిజన యువతకు నాణ్యమైన ఉన్నత విద్యతో పాటు వారి సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణే ఈ విశ్వవిద్యాలయం ప్రధాన లక్ష్యమని చెప్పారు. ములుగు ప్రాంతాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడం ద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కొత్త బాట వేయనున్నట్లు పేర్కొన్నారు. మొత్తంగా, మేడారం జాతర వేదికగా వెలువడిన ఈ ప్రకటన తెలంగాణ గిరిజనుల విద్యా చరిత్రలో మైలురాయిగా నిలవనుండగా, సమ్మక్క-సారలమ్మ పేరుతో ఏర్పడనున్న సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ గిరిజన యువతకు ఆశల వెలుగులు నింపనుంది.

## కేసీఆర్‌పై సిట్ పట్టు



మొదటి పేజి తరువాయి

విచారణకు సంబంధించిన ఎలక్ట్రానిక్, భౌతిక రికార్డులు సున్నితమైనవిగా ఉండటంతో వాటిని ఇతర ప్రాంతాలకు తరలించడం పరిపాలనా పరంగా కష్టమని, అందుకే అధికారిక రికార్డుల్లో ఉన్న హైదరాబాద్ నివాసంలోనే విచారణ జరపాల్సి ఉంటుందని సిట్ తన నోటీసుల్లో పేర్కొంది. ఇదిలా ఉండగా, సిట్ నోటీసుల నేపథ్యంలో కేసీఆర్ నివాసంలో రాజకీయంగా కీలక చర్చలు జరిగాయి. కేటీఆర్, హరీష్ రావు కేసీఆర్‌తో భేటీ అయి న్యాయపరమైన అంశాలపై సమాలోచనలు జరిపినట్లు సమాచారం. సిట్ నోటీసులపై ఎలా స్పందించాలి, విచారణకు సంబంధించి ఎలాంటి వ్యూహం అనుసరించాలన్న అంశంపై న్యాయవాదుల సలహా మేరకు కేసీఆర్ తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే పలువురు అధికారులను సిట్ విచారించిన నేపథ్యంలో, కేసీఆర్‌కు జారీ చేసిన ఈ నోటీసులు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.

మొదటి పేజి తరువాయి

# రాష్ట్ర ప్రభుత్వం తీరుపై హైకోర్టు అసహనం

మొదటి పేజి

గత ఏడాది సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి ఫార్మా కంపెనీలో పేలుడు సంభవించిన ఘటనలో 56 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 8 మంది ఆచూకీ లభ్యం కాలేదు. ఇంకో 28 మంది క్షతగాత్రులయ్యారు.ఆ మరణించిన 56 మందికి, ఆచూకీ లభించని 8 మందికి, 28 మంది క్షతగాత్రులకు పరిహారం అందించాలని, ప్రమాదంపై దర్యాప్తు కోసం SIT ఏర్పాటు చేయాలని బాబురావు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరుపుతూ.. 'పరిహారం ఎంత ఇస్తామని చెప్పారు..? ఎంత ఇస్తున్నారు..? ఎప్పుడు ఇస్తారు..?' అంటూ న్యాయమూర్తి ఒకింత ఆగ్రహంతో ప్రశ్నించారు.పరిహారం పంపిణీకి సంబంధించిన అంశాలపై కంపెనీ వివరణ ఇవ్వాలని, దానికి సంబంధించిన వివరాలను తెలియజేయాలని, ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. కంపెనీ ప్రకటించిన పరిహారంతోపాటు, చట్టప్రకారం అందాల్సిన పరిహారం వివరాలను సమర్పించాలని ఈపీఎఫ్ హైదరాబాద్ రీజినల్ కమిషనర్, ఈఎస్ఐ డైరెక్టర్, రాష్ట్ర ఔషధ నియంత్రణ మండళ్లను సుమోటో ప్రతివాదులుగా చేర్చి హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నోటీసులు ఇచ్చారు.




# క్యూబాకు చమురు విక్రయిస్తే

క్యూబా విషయంలో జాతీయ అత్యవసర పరిస్థితి కింద ట్రంప్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ దేశ ప్రభుత్వం అమెరికా జాతీయ భద్రతకు, విదేశాంగ విధానానికి తీవ్రమైన ముప్పుగా మారిందని పేర్కొన్నారు. ఈ తాజా ఉత్తర్వులు శుక్రవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి రానున్నాయి. ట్రంప్ తాజా చర్య మెక్సికో పై ఒత్తిడి పెంచనుంది. క్యూబా ప్రభుత్వం నుంచి దూరం కావాలని దానిపై ట్రంప్ ఒత్తిడి చేస్తున్నారు. ఇటీవల మెక్సికో దేశాధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ మాట్లాడుతూ.. క్యూబాకు చమురు రవాణాను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, అమెరికా ఒత్తిడి కారణంగా ఈ నిర్ణయం తీసుకోలేదని ఆమె స్పష్టం చేశారు.

**––కెనడా విమానాలపై 50శాతం టారిఫ్‌లు..!**

అమెరికా కెనడాల మధ్య సంబంధాలు మరింత దెబ్బ తిన్నాయి. కెనడా పై ట్రంప్ మరోసారి టారిఫ్‌ల బెదిరింపులకు పాల్పడ్డారు. అమెరికాలోకి దిగుమతయ్యే కెనడాకు చెందిన విమానాలపై 50శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. జార్జియా కేంద్రంగా పనిచేస్తున్న అమెరికాకు చెందిన గల్ఫ్‌స్ట్రీమ్ ఏరోస్పేస్ జెట్‌లను సర్టిఫై చేసేందుకు కెనడా నిరాకరించిందని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. దీన్ని వెంటనే సరిదిద్దుకోకపోతే.. టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. వీటిపై కెనడా ఇంకా స్పందించలేదు. కాగా.. ఇటీవల చైనాతో ట్రేడ్ డీల్‌పై ముందుకెళ్తే ఆ దేశ దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తానని ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మరోసారి హెచ్చరికలు చేయడం గమనార్హం.



# కేసీఆర్ నీటిని ఒడిసిపట్టిండు



మొదటి పేజి తరువాయి

ఏపీ పాలకులతో కలిసి తెలంగాణకు జలద్రోహం చేస్తున్నడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి దుర్మార్గాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని హెచ్చరించారు. ఢిల్లీలో ఇవాళ ఏపీ, తెలంగాణ జలవివాదానికి సంబంధించిన సమావేశం నేపథ్యంలో.. హరీష్‌రావు తెలంగాణభవన్‌లో ప్రెస్‌మీట్ ఏర్పాటుచేసి మాట్లాడారు. ఏపీ ఒత్తిడితో కేంద్రం నిర్వహిస్తున్న ఈ మీటింగ్‌ను బహిష్కరించాలని డిమాండ్ చేశారు.'తెలంగాణ నీటి హక్కులను కాలరాసేందుకు ఏపీ ఒత్తిడితో కేంద్రం నిర్వహిస్తున్న ఇవాళ్టి ఢిల్లీ సమావేశాన్నిబహిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం. నువ్వు పెట్టిన కండీషన్లకు వచ్చిన సమాధానం బయటపెట్టాలి. రేవంత్ రెడ్డీ.. నీ గురుదక్షిణ కోసం తెలంగాణకు ద్రోహం చేస్తుంటే ఈ రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. నీ దుర్మార్గాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడుతాం. తెలంగాణ నీటి హక్కుల కోసం మరో పోరాటం చేస్తం' అని హరీష్‌రావు హెచ్చరించారు.'కేసీఆర్ పాలన గురించి ఎకనామిక్ సర్వే రిపోర్టే స్పష్టం చేసింది. తెలంగాణ అద్భుతమైన ప్రగతి సాధించింది. రెండు కోట్ల 20 లక్షల ఎకరాలు మాగాణిగా మారింది. కాళేశ్వరం, మిషన్ కాకతీయ ద్వారా అద్భుతమైన ఆయకట్టు వచ్చింది. కాళేశ్వరం ద్వారా 17 లక్షల 823 ఎకరాల స్థిరీకరణ, మిషన్ కాకతీయ ద్వారా పదిహేను లక్షల ఎకరాల ఆయకట్టు సాధ్యమైంది. 32 లక్షల ఎకరాల ఆయకట్టు బీఆర్ఎస్ సాధించింది' అని మాజీ మంత్రి చెప్పారు.'బీజేపీ నేతలు బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇప్పటికైనా నోరు పారేసుకోవడం మానుకుంటే మంచిది. కేంద్రంలోని మీ ప్రభుత్వమే తెలంగాణ ప్రగతిపథాన్ని వివరించింది. కళ్లు తెరవండి అనవసరంగా బీఆర్ఎస్ మీద నోళ్లు పారేసుకోకండి' అని హరీష్‌రావు బీజేపీ నేతలకు హితవు పలికారు. తాము తెలంగాణకు నీళ్లు ఇచ్చే ప్రయత్నం చేస్తే, రేవంత్‌రెడ్డి ఏపీకి నీళ్లు ఇచ్చే ప్రయత్నం చేసిండని విమర్శించారు. నీటిని కేసీఆర్ ఒడిసి పడితే.. రేవంత్‌రెడ్డి విడిచిపెట్టిండని మండిపడ్డారు.సోయిలేని రేవంత్ రెడ్డి నల్లమలసాగర్‌కు జెండా ఊపుతున్నడని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఢిల్లీ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేశారు. పాలకులకు ఢిల్లీకి, దావోస్‌కు తిరగడమే తప్ప పాలన మీద దృష్టి లేదని విమర్శించారు. బీఆర్ఎస్ సేద్యంపై దృష్టిసారిస్తే, రేవంత్ చోద్యం చూస్తున్నడని ఆరోపించారు.

# శిల్పారామంలో గాంధీ శిల్ప బజార్‌కు సందర్శకుల తాకిడి





**శేరిలింగంపల్లి, జనవరి 30 (సిటీటైమ్స్):**

శిల్పారామం-మాదాపూర్‌లో చత్తీస్‌గఢ్ రాష్ట్ర కళాకారులు నిర్వహిస్తున్న గాంధీ శిల్ప బజార్ సందర్శకులతో కిటకిటలాడుతోంది. సంప్రదాయ హస్తకళలు, కళాత్మక ఆభరణాలు, వస్త్రాల ప్రదర్శనకు నగరవాసుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. దేశీయ కళల పరిరక్షణే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ శిల్ప బజార్‌లో కళాకారులు నేరుగా తమ సృష్టులను ప్రదర్శించడంతో సందర్శకులు ఆసక్తిగా కొనుగోళ్లు చేస్తున్నారు. బజార్‌లో ఆర్టిఫిషియల్ ఆభరణాలు, లోహ ఆభరణాలు, మురళి పెయింటింగ్ ఆభరణాలు, ఎర్రకోట శైలి ఆభరణాలు, గోండ్ పెయింటింగ్‌లు, సంప్రదాయ డ్రెస్సు మెటీరియల్స్, చీరలు తదితర హస్తకళ ఉత్పత్తులు ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా గిరిజన కళారూపాలు, సంప్రదాయ డిజైన్‌లతో తయారైన వస్తువులు సందర్శకుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. కుటుంబ సమేతంగా వచ్చిన వారు బజార్‌ను ఆసక్తిగా సందర్శిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల భాగంగా నిర్వహించిన కథక్, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. శ్రీమతి యోగిని శిష్య బృందం కథక్ నృత్య ప్రదర్శనలో గణేష్ వందన, కృష్ణ భజన, దుర్గాదేవి స్తుతి, తరాణా, త్రివట్, తుమరి, సర్గం, కృష్ణ వందన వంటి అంశాలను లయబద్ధంగా ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. షనాయా, అనన్య, సాయిని, అన్వి, శాన్వి, రూపాలీ, సుచిస్మిత, భవ్య, మిహిక, అనేక, వాణి, ఈషా తదితర విద్యార్థినుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే శ్రీమతి భావన దీప్తి శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్లోకాలు, జతిస్వరాలు, గణపతి ప్రార్థన, శబ్దం, అన్నమయ్య కీర్తనలు, తరంగం, తిల్లాన వంటి అంశాలను పూర్వి స్కంద, సంజన, రక్షాకరి, చరిత, అక్షయ లక్ష్మి, సాచి, ప్రియాంక తదితర కళాకారులు శాస్త్రీయ హావభావాలతో ప్రదర్శించి హర్షధ్వానాలు అందుకున్నారు. హస్తకళల ప్రదర్శనతో పాటు శాస్త్రీయ నృత్యాల సమ్మేళనంగా కొనసాగుతున్న గాంధీ శిల్ప బజార్ నగరవాసులకు సాంస్కృతిక అనుభూతిని అందిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

## అరచేతితో సూర్యకాంతిని ఆపలేరు



మొదటి పేజి తరువాయి

ఒక అక్రమ కేసులో కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చి డైవర్షన్ డ్రామా ఆడుదామని అనుకున్న సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టులా అదే రోజు తెలంగాణలో బీఆర్ఎస్ పాలనలో జరిగిన అద్భుత ప్రగతిని ఎకనామిక్ సర్వే 2025-26 కళ్లకుకట్టిందని అన్నారు.అర చేతితో సూర్యకాంతిని ఆపలేరని అంటారని.. దీనికి తగ్గట్టే కేసీఆర్ పదేండ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని దాచిపెట్టాలని రేవంత్ బృందం ఎన్ని దుష్టపన్నాగాలు పన్నినప్పటికీ కుదరట్లేదని కేటీఆర్ అన్నారు. ఆర్బీఐ, నీతిఆయోగ్ వంటి మేధో సంస్థలు, 'ది ఎకానమిస్ట్' వంటి అంతర్జాతీయ పత్రికలు, నిపుణులు కేసీఆర్ పాలనను ఇప్పటికే వేనోళ్ల పొగిడారని గుర్తుచేశారు. తాజాగా ఈ జాబితాలో కేంద్రప్రభుత్వం వెలువరించిన ఆర్థిక సర్వే 2025-26 కూడా చేరిందని తెలిపారు. కాళేశ్వరానికి, మిషన్ కాకతీయకు కితాబు ఇచ్చాయని అన్నారు.2014లో సాగు విస్తీర్ణం 1.31 కోట్ల ఎకరాలుగా ఉంటే అది 2023 ఆర్థిక సంవత్సరానికి 2.2 కోట్ల ఎకరాలకు పెరిగినట్టు సర్వే వెల్లడించిందని కేటీఆర్ తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీస్టేజ్, మల్టీ పర్పస్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం, చెరువుల పునరుజ్జీవనానికి ఉద్దేశించిన మిషన్ కాకతీయ పథకాలతోనే రాష్ట్రంలో సాగు విప్లవం సాధ్యమైందని ఆర్థిక సర్వే నొక్కి చెప్పిందని పేర్కొన్నారు. అలా తొమ్మిదేండ్ల వ్యవధిలోనే 89 లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందించడంలో కేసీఆర్ సర్కారు విజయం సాధించినట్టు ప్రశంసించిందన్నారు.

# నీటి హక్కులపై వెనకడుగు లేదు



కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా, వ్యవసాయానికి కేవలం 60-70 టీఎంసీల నీరే ఉపయోగపడిందని విమర్శించారు. లక్షల ఎకరాలకు నీరు అందించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేసినవారే ఇప్పుడు తమపై విమర్శలు చేయడం విరోధాభాసమని మండిపడ్డారు. పోలవరం-నల్లమల సాగర్ అంశంపై కేంద్రంతో చర్చలకు తాము సిద్ధమేనని, అయితే తెలంగాణ నీటి హక్కులపై ఎలాంటి రాజీ ఉండదని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైతే న్యాయపరంగానూ, రాజకీయంగానూ పోరాటానికి వెనుకాడబోమని రాష్ట్ర ప్రభుత్వం తేల్చిచెప్పిందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే కేంద్రంగా నీటిపారుదల విధానాలు కొనసాగుతాయని, తెలంగాణ హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం ఎక్కడా తగ్గేదేలే అన్న సంకేతాన్ని ఈ భేటీ స్పష్టంగా ఇచ్చిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# శబరిమల బంగారం చోరీ

**.. నటుడు జయరామ్‌ను విచారించిన సిట్**

**సిటీటైమ్స్ , నెట్‌వర్క్ ;**


శబరిమల ఆలయంలో బంగారం తాపడాల అదృశ్యం కేసులో ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కుంభకోణానికి సంబంధించి ప్రముఖ నటుడు జయరామ్ ను సిట్ విచారించినట్లు తెలుస్తోంది. చెన్నైలోని ఆయన నివాసంలో ఈ విచారణ జరిగినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ కేసులో ఉన్నికృష్ణన్ పొట్టి ప్రధాన నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే. బంగారం పూత కోసం ఆలయం నుంచి తీసుకొచ్చిన తాపడాలతో 2019లో చెన్నైలో ఉన్నికృష్ణన్ నిర్వహించిన పూజల్లో జయరామ్ పాల్గొన్న వీడియోలు ఇటీవలే బయటికి వచ్చాయి. దీనికి సంబంధించి సిట్ ఆరా తీసినట్లు సమాచారం. ఉన్నికృష్ణన్‌తో కలిసి ఎన్నిసార్లు పూజల్లో పాల్గొన్నారని సిట్ బృందం నటుడిని ప్రశ్నించిందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. వీరి మధ్య ఏవైనా ఆర్థిక లావాదేవీలు జరిగాయా అనే కోణంలో కూడా విచారించిందని వెల్లడించాయి. కేరళ (Kerala) లోని శబరిమల ఆలయంలో ద్వారపాలకుల విగ్రహాలు, గర్భగుడి తలుపుల నుంచి బంగారం అదృశ్యం కావడంపై సిట్ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసుకు సంబంధించి 12 మందిని సిట్ అరెస్టు చేసింది. నటుడు జయరామ్ 'అల వైకుంఠపురములో', 'హాయ్ నాన్న', 'గుంటూరు కారం', 'మిరాయ్', 'కాంతార: చాప్టర్ 1' వంటి పలు సినిమాల్లో కీలకపాత్రల్లో కనిపించారు.



# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై స్పీకర్ విచారణ

**హైదరాబాద్ జనవరి 30 (సిటీటైమ్స్) :**

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ విచారణ ప్రారంభించారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై ఆయన విచారణ చేపట్టారు. బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఇతరులు వేసిన అనర్హత పిటిషన్లపై విచారణ కొనసాగుతున్నది.పిటిషనర్ల వాదనలు విన్న తర్వాత స్పీకర్ సాక్ష్యాలను నమోదు చేయనున్నారు. స్పీకర్ సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ విచారణ చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న మూడు అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టు గతంలోనే వివరణ కోరింది. విచారణ జరిపి రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించింది. ఈ క్రమంలో పెండింగ్ పిటిషన్‌లపై స్పీకర్ విచారణ జరుపుతున్నారు. విచారణ అనంతరం స్పీకర్ కార్యాలయం సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించనుంది.



సిటీటైమ్స్
తెలుగు దినపత్రిక

# వనాలకు వనదేవతలు

*** మొక్కులు, అర్పణలతో నిండిన మేడారం**

భక్తులు బంగారం, వెండి, జుట్టు, కోడిపుంజులు, తేనె, నగదు రూపంలో తమ మొక్కులను అమ్మవార్లకు సమర్పించారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని నేటికీ అదే భక్తిశ్రద్ధతో కొనసాగించడం మేడారం జాతర ప్రత్యేకతగా నిలుస్తోంది. తాత్కాలిక శిబిరాలు, రహదారులు భక్తులతో కిక్కిరిసిపోయాయి.

*** ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం వనప్రవేశ ఘట్టం**

ఆదివాసీ ఆచారాల ప్రకారం జరిగే వనప్రవేశం జాతరలో అత్యంత పవిత్రమైన ఘట్టంగా భావిస్తారు. అమ్మవార్లు వనంలోకి వెళ్లిన తరువాతే భక్తులు తిరుగు ప్రయాణం ప్రారంభించడం ఆనవాయితీ. ఈ ఘట్టంతోనే మహాజాతరకు సంప్రదాయ ముగింపు పడుతుంది. వనదేవతలు తిరిగి అరణ్యంలోకి వెళ్లడం భక్తుల హృదయాలను ఆర్ద్రం చేస్తోంది.

*** కట్టుదిట్టమైన ఏర్పాట్లతో శాంతియుత ముగింపు**

మహాజాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. పోలీసు, వైద్య, అగ్నిమాపక, రెవెన్యూ శాఖల సమన్వయంతో జాతర శాంతియుతంగా కొనసాగింది. తాగునీరు, వైద్య శిబిరాలు, పారిశుధ్య ఏర్పాట్లతో యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించింది. సమ్మక్క–సారలమ్మ మహాజాతర కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదు; అది ఆదివాసీ సంస్కృతి, విశ్వాసాలు, త్యాగాల ప్రతీక. వనాలకు వనదేవతలు తిరిగివెళ్లే ఈ పవిత్ర ఘట్టంతో మహాజాతర నేడు ముగుస్తున్నప్పటికీ, అమ్మవార్ల ఆశీస్సులు భక్తుల జీవితాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయన్న విశ్వాసం అందరిలోనూ వ్యక్తమవుతోంది.











## భారతీయ రైల్వేలో.. ఎల్ఎన్జీ-డీజిల్ డెమూ రైలు

భారతీయ రైల్వే కార్యకలాపాలకు సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. పర్యావరణహిత రైల్వే సేవల్లో భాగంగా ద్రవరూప సహజ వాయువు డీజిల్ ఇంధన వ్యవస్థ కలిగిన డెమూ రైళ్లను విజయవంతంగా ప్రవేశపెట్టింది. ఇప్పటికే ప్రయాణికులకు ఇవి సేవలు అందిస్తున్నాయని గుజరాత్‌లోని అహ్మదాబాద్ రైల్వే అధికారులు పేర్కొన్నారు. పర్యావరణ అనుకూలమైనవే కాకుండా తక్కువ ఖర్చుతో ప్రయాణించే ఈ తరహా రైలు దేశంలోనే మొదటిది కావడం గమనార్హం. ఈ ప్రాజెక్టు కింద 1,400 హెచ్‌పీ డెమూ రైలును రెండు ఇంధన వ్యవస్థలకు మార్చారు. తద్వారా ఇందులో వినియోగించే సంప్రదాయ ఇంధనంలో నలభై శాతాన్ని ద్రవరూప సహజ వాయువుతో భర్తీ చేస్తారు. ఇలా రూపొందించిన రైళ్లకు క్షేత్రస్థాయిలో 2వేల కి.మీ మేర ట్రయల్స్ నిర్వహించామని, ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రయాణికులకు సేవలు అందిస్తున్నాయని అధికారులు తెలిపారు.



## మహాత్మాగాంధీ ఆలోచనా విధానాన్ని ద్వేషంతో తుడిచిపెట్టలేరు: రాహుల్



**సిటీటైమ్స్ ఢిల్లీ:**

మహాత్మాగాంధీ ఒక వ్యక్తి మాత్రమే కాదని, ఒక ఆలోచనా ధారగా కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభ విపక్షనేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. సామ్రాజ్య దురహంకారం, ద్వేష భావజాలాలు బాపు ఆలోచనలను తుడిచిపెట్టేందుకు పలు సందర్భాల్లో విఫల యత్నాలు చేశాయన్నారు. జాతిపిత వర్ధంతి సందర్భంగా శుక్రవారం రాహుల్ 'ఎక్స్' ద్వారా ఆయనకు నివాళులు అర్పించారు. మహాత్ముడిని అమరత్వం గల భారతదేశపు ఆత్మగా అభివర్ణించారు. మన దేశానికి స్వాతంత్ర్యంతోపాటు అధికార బలం కంటే సత్యానికి ఉన్న విలువ గొప్పదనే ప్రాథమిక సూత్రాన్ని జాతిపిత అందించారన్నారు. తీస్ జనవరి మార్గ్‌లోని గాంధీ స్మృతి వద్ద సైతం రాహుల్ పుష్పాంజలి ఘటించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, వయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ సహా పలువురు కాంగ్రెస్ నేతలు మహాత్ముడికి నివాళులు అర్పించారు.

గాంధీ పేరుతో చట్టం మోదీకి నచ్చదు: మహాత్మాగాంధీ పేరుతో ముడిపడిన ఎంజీనరేగా చట్టం ఎక్కువకాలం కొనసాగడం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నచ్చదని కాంగ్రెస్ పార్టీ శుక్రవారం విరుచుకుపడింది. ఎంజీనరేగా రద్దును నిరసిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యాలయం నుంచి చేపట్టిన 'ఎంజీనరేగా బచావో సంగ్రామ్ యాత్ర'లో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఈ వ్యాఖ్య చేశారు. గాంధీ స్మృతి వరకు కాంగ్రెస్ సీనియర్ నేతలు నిర్వహించ తలపెట్టిన ప్రదర్శనను పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకున్నారు.

## మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా సునేత్ర!

**నేడు ప్రమాణం చేసే అవకాశం**

**పునరేకీకరణ దిశగా ఎన్సీపీ చీలిక వర్గాల కసరత్తు?**

ముంబయి: అజిత్ పవార్ సతీమణి సునేత్రా పవార్ మహారాష్ట్ర తొలి మహిళా ఉపముఖ్యమంత్రి కానున్నారు. ఆమె శనివారం పదవీ స్వీకార ప్రమాణం చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ''ముంబయిలో రేపు పార్టీ పార్లమెంటరీ బోర్డు సమావేశమై సునేత్రను శాసనసభాపక్ష నాయకురాలిగా ఎన్నుకుంటుంది'' అని ఎన్సీపీ నాయకుడొకరు తెలిపారు. సాయంత్రానికల్లా ఆమె ఉపముఖ్యమంత్రిగా పదవీ స్వీకార ప్రమాణం చేస్తారని ఆయన పేర్కొన్నారు.

మరోవైపు మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ ఆకస్మిక మృతి నేపథ్యంలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) చీలిక వర్గాల పునరేకీకరణను గురించిన ఊహాగానాలు ఊపందుకున్నాయి. చీలిక వర్గాల కలయికకు కసరత్తు జరుగుతున్న విషయం వాస్తవమేనని, ఇందుకు సంబంధించి అజిత్ పవార్ జీవించి ఉండగానే ప్రారంభమైన చర్చలు కీలక దశకు చేరుకున్నాయని అభిజ్ఞవర్గాలు పేర్కొన్నాయి. పుణె, చించ్వాడ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇరు వర్గాలు కలిసి పోటీ చేశాయి కూడా. రెండు చీలిక వర్గాలను విలీనం చేసే ఉద్దేశంతో గత కొంతకాలంగా అజిత్ పవార్ తన బాబాయి శరద్ పవార్‌తో అనేకమార్లు భేటీ అయ్యారని సమాచారం. శరద్ పవార్ వర్గానికి చెందిన సుప్రియా సూలే, జయంత్ పాటిల్‌తో కూడా చర్చలు జరిగాయి. భాజపా సీనియర్ నేతలకు ఈ పరిణామాల సమాచారం తెలుసునని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

చీలిక వర్గాల పునరేకీకరణ జరిగితే వ్యవస్థాపక నాయకుడైన శరద్ పవార్ సహజంగానే కేంద్ర స్థానాన్ని ఆక్రమించి పార్టీ శ్రేణులకు మార్గనిర్దేశం చేసే అవకాశం ఉంది. సునేత్ర ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తే పునరేకీకరణ ప్రయత్నాలకు విఘాతం కలుగుతుందా? అప్పుడు విలీనం కోరుకుంటున్న నాయకుల వైఖరి ఎలా ఉంటుంది?అన్నది వేచి చూడాల్సిందే. సునేత్రా పవార్‌ను పార్టీ శాసనసభాపక్ష నేతగా ఎన్నుకోవడానికి ఎలాంటి అడ్డంకులూ లేవని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రఫుల్ పటేల్ శుక్రవారం స్పష్టం చేశారు. మరోవైపు రాష్ట్ర ఆర్థిక మంత్రిత్వ శాఖను నిర్వహించిన అజిత్ పవార్ మృతిచెందిన నేపథ్యంలో వచ్చే నెల శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ 202627 బడ్జెట్ సమర్పించే అవకాశాలున్నాయి.

**విచారణ ప్రారంభించిన సీఐడీ**

బారామతిలో ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ మరణానికి దారితీసిన విమాన ప్రమాద ఘటనపై మహారాష్ట్ర నేర పరిశోధన విభాగం (సీఐడీ) విచారణ ప్రారంభించింది.



## శ్మశానవాటిక దారి మూసివేత నడిరోడ్డుపై అంత్యక్రియలు



బిహార్‌లోని వైశాలి జిల్లాలో ఓ వృద్ధురాలి మృతదేహానికి నడిరోడ్డుపై అంత్యక్రియలు చేశారు. గోరౌల్ ఠాణా పరిధిలోని సోంధో వసుదేవ్ గ్రామానికి చెందిన ఝూన్సీదేవి (91) చనిపోయారు. గ్రామస్థులు ఆమె మృతదేహాన్ని తీసుకువెళుతుండగా శ్మశానవాటికకు వెళ్లే దారిలో ఉన్న పొలాల యజమానులు అడ్డుకున్నారు. శ్మశానవాటికకు ఉన్నది అదొక్కటే దారి కాగా, ఆక్రమణలతో మూసివేశారు. దీంతో గ్రామస్థులు శివాలయం ముందున్న రోడ్డుపైనే చితిని పేర్చి, అక్కడే అంత్యక్రియలు పూర్తిచేసి తమ నిరసన తెలిపారు. ఇలాంటి ఘటనలు గతంలోనూ పలుమార్లు జరిగాయని, భూముల యజమానులు పదే పదే అడ్డుకుంటున్నారని గ్రామస్థులు తెలిపారు. శ్మశానవాటిక భూమి ప్రభుత్వ ఆస్తి అని, దారిని అడ్డుకునేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బీడీవో పంకజ్‌కుమార్ నిగమ్ స్పష్టం చేశారు.

## నేను భాజపాకు అనుకూలం కాదు: థరూర్



తిరువనంతపురం: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నిజాయతీ గల నాయకుడని, దేశంలో నెలకొన్న మతతత్వం వంటి పలు అంశాలపై ఆయనది బలమైన స్వరమని తిరువనంతపురం ఎంపీ శశి థరూర్ ప్రశంసలు కురిపించారు. దేశంలోని మతతత్వం, ద్వేషం, విభజన రాజకీయాలపై నిరంతరం మాట్లాడే రాహుల్‌ను అందరూ ఇష్టపడతారని.. ఇందులో తనకు భిన్నాభిప్రాయం ఏమీ లేదన్నారు. శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. రాహుల్‌పై వచ్చిన తప్పుడు వ్యాఖ్యలతో తాను ఏన్నడూ ఏకీభవించలేదని స్పష్టం చేశారు. పార్టీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీలతో దిల్లీలో సమావేశమై తన ఫిర్యాదులు పరిష్కరించుకున్న అనంతరం శశి థరూర్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. కొన్ని అంశాలపై తన వైఖరిని భాజపాకు అనుకూలంగా ఉందని మీడియా ప్రచారం చేసిందని.. తాను మటుకు ఆయా అంశాలను ప్రభుత్వానికి, భారత్‌కు అనుకూలంగా ఉన్నట్టు భావిస్తానని శశి థరూర్ వివరణ ఇచ్చారు. పార్లమెంటులో తాను ఎప్పుడూ పార్టీతోనే నిలబడ్డానని, ఇందులో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీని వీడనని స్పష్టంగా చెప్పగలరా? అని మీడియా ప్రశ్నించగా.. ''నేను కాంగ్రెస్‌లోనే ఉంటానని, ఎక్కడికీ వెళ్లనని చెప్పగలను. కేరళ ఎన్నికల ప్రచారంలోనూ పాల్గొని యూడీఎఫ్ విజయానికి కృషి చేస్తా'' అన్నారు.

## కొత్తకోట రెండో వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన జి రాములు యాదవ్



**వనపర్తి బ్యూరో సిటి టైమ్స్ జనవరి 30..**

వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని 2 వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా శుక్రవారం గవిని కాడి రాములు యాదవ్ తన నామినేషన్ దాఖలు చేశారు.. మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్లకు శుక్రవారం చివరి రోజు కావడంతో పాటు మంచి ముహూర్తాన్ని చూసుకొని అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. రాములు యాదవ్ తన మద్దతుదారులతో కలిసి నామినేషన్ కేంద్రానికి వెళ్లి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తానని మరోసారి వార్డు సభ్యులు ఓటర్లు తనకు కౌన్సిలర్ గా ఓటు వేసి గెలిపించాలని ఆయన రెండో వార్డు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు..

## ప్రపంచం మెచ్చిన తెలంగాణ ప్రతిభ

*** వరల్డ్ టీన్ పార్లమెంట్‌లో ఎంఎస్ స్కూల్ వరుసగా ఐదో ఎంపిక**
*** 50 దేశాల పోటీలో ఏడుగురు అమ్మాయిలకు గ్లోబల్ వేదిక**
*** విద్యతోనే ప్రపంచ నాయకత్వం – డాక్టర్ మొజామ్ హుస్సేన్**



**హైదరాబాద్, జనవరి 30 (సిటీటైమ్స్):**

తెలంగాణ విద్యా ప్రతిభకు మరోసారి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. హైదరాబాద్‌కు చెందిన ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ ఆధ్వర్యంలోని ఎంఎస్ క్రియేటివ్ స్కూల్ విద్యార్థినులు ప్రతిష్టాత్మక వరల్డ్ టీన్ పార్లమెంట్ 2026 (5వ సెషన్)కు ఎంపికయ్యారు. ఈ ఎంపికతో ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ వరుసగా ఐదో ఏడాది కూడా ప్రపంచ యువ పార్లమెంట్ వేదికపై తన సత్తాను చాటింది. ప్రపంచవ్యాప్తంగా యువతకు నాయకత్వ నైపుణ్యాలు, ప్రజాస్వామ్య అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పనిచేసే ఈ వేదికకు ఎంపిక కావడం తెలంగాణ విద్యా రంగానికి గర్వకారణంగా నిలిచింది. ఈ ఏడాది వరల్డ్ టీన్ పార్లమెంట్ ఎంపిక ప్రక్రియలో 50 దేశాల నుంచి దాదాపు ఐదు లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారు. బహుళ దశలుగా సాగిన ఈ కఠిన ఎంపికలో తొలి దశలో ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ నుంచి 30 మంది విద్యార్థులు షార్ట్‌లిస్ట్ కాగా, గ్లోబల్ ఓటింగ్, మెరిట్ ఆధారిత మూల్యాంకనాల అనంతరం ఏడుగురు విద్యార్థినులు తుది ఎంపిక సాధించారు. ఎంపికైన వారు మదిహా ఫాతిమా (9వ తరగతి), షిఫా నాజ్ (10వ తరగతి), సయ్యదా మరియం సుల్తానా (9వ తరగతి), సయ్యదా జైనబ్ కలీమ్ (9వ తరగతి), ఆయేషా ఫాతిమా (8వ తరగతి), సయ్యదా నబీలా రాహత్ (8వ తరగతి), లోధి ఆయేషా ఖాన్ (8వ తరగతి). సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మొజామ్ హుస్సేన్ మాట్లాడుతూ, "విద్య అనేది మార్కులకే పరిమితం కాకుండా ప్రపంచాన్ని అర్థం చేసుకునే దృష్టిని ఇవ్వాలి. మా విద్యార్థినులు వరుసగా ఐదోసారి వరల్డ్ టీన్ పార్లమెంట్‌కు ఎంపిక కావడం, ఎంఎస్ అకాడమీ విద్యా విధానానికి ప్రపంచస్థాయి గుర్తింపుగా భావిస్తున్నాం" అని అన్నారు. యువతలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, గ్లోబల్ ఆలోచనలను పెంపొందించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అకడమిక్ డైరెక్టర్ సయ్యద్ హమీద్ మాట్లాడుతూ, వరల్డ్ టీన్ పార్లమెంట్ వేదిక విద్యార్థులకు కేవలం గౌరవమే కాకుండా ప్రపంచ సమస్యలపై తమ ఆలోచనలు వ్యక్తపరిచే అవకాశమని తెలిపారు. ఈ అవకాశాన్ని సానుకూల మార్పులకు వినియోగించుకోవాలని ఎంపికైన విద్యార్థినులకు సూచించారు. ప్రపంచ వేదికపై తెలంగాణ అమ్మాయిల ప్రతిభ మరోసారి రుజువవడంతో, రాష్ట్ర విద్యా రంగంపై దేశవ్యాప్తంగా దృష్టి కేంద్రీకృతమైంది. చిన్న వయసులోనే గ్లోబల్ పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఈ విద్యార్థినులు రాబోయే తరానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

## పేదల పాలిట భరోసా సిఎంఆర్ఎఫ్

*** అనారోగ్యంతో ఆర్థికంగా కుదేలైన కుటుంబాలకు అండగా ప్రభుత్వం**
*** శేరిలింగంపల్లిలో రూ.4.80 లక్షల చెక్కుల పంపిణీ**



**శేరిలింగంపల్లి, జనవరి 30 (సిటీటైమ్స్):**

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) పేదలకు నిజమైన వరమని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న ఎనిమిది మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.4.80 లక్షల విలువైన చెక్కులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి ఆయన బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్యంతో ఆర్థికంగా కుదేలైన నిరుపేదలు, మధ్యతరగతి కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ ఆపన్నహస్తంలా నిలుస్తోందని, ఆసుపత్రి ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ఉన్నవారికి ప్రభుత్వం నేరుగా అండగా నిలిచి ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు వందలాది కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య సాయం అందించామని, గత బిల్లుల ఆధారంగా నిధులు మంజూరు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ సహాయాన్ని మరింత పెంచే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని త్వరలో కలిసి వినతిపత్రం అందజేస్తానని, సిఎంఆర్ఎఫ్ పరిమితి పెరిగితే పేద ప్రజలకు ఇంకా ఎక్కువగా ఉపయోగపడుతుందని ఆరెకపూడి గాంధీ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకు ఆర్థిక సాయం అందించినందుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, దొడ్ల రామకృష్ణ, జిల్లా గణేష్, మారేళ్ల శ్రీనివాస్, జంగయ్య యాదవ్, నర్సింహ, కాశీనాథ్ యాదవ్, శివరాజు గౌడ్, గోపాల్, మున్నా, లింగం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన నాయకుడిపై కేసులా?

## శేరిలింగంపల్లిలో నిరసన జ్వాల





*** కేసీఆర్‌కు సిట్ నోటీసులపై భగ్గుమన్న బీఆర్ఎస్**
*** ఆల్విన్ చౌరస్తా వద్ద రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం**
*** కొమిరిశెట్టి సాయిబాబా నేతృత్వంలో గళమెత్తిన నేతలు**

**శేరిలింగంపల్లి, జనవరి 30 (సిటీటైమ్స్):**

తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రాణాలను లెక్కచేయని తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసుతో కేసీఆర్‌కు ఏమాత్రం సంబంధం లేదని, రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చర్యలకు దిగిందని ఆరోపిస్తూ ఆల్విన్ చౌరస్తా జంక్షన్ వద్ద బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా నేతృత్వం వహించగా, చందానగర్ మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి సహా పలువురు నేతలు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన నాయకుడినే లక్ష్యంగా చేసుకుని కేసులు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ దురహంకారానికి నిదర్శనమని, కేసీఆర్‌ను రాజకీయంగా దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే సిట్ నోటీసుల డ్రామా నడుస్తోందని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో అసలు దోషులను వదిలిపెట్టి ఉద్యమ నాయకుడిని వేధించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదమని వారు హెచ్చరించారు. తెలంగాణ ఇచ్చిన నాయకుడిపై చేయి వేసే ప్రయత్నం చేస్తే బీఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని, ఇది రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమంగా మారుతుందని స్పష్టం చేశారు. 'వద్దురా నాయన కాంగ్రెస్ పాలన', 'రేవంత్ డౌన్ డౌన్' అంటూ నినాదాలతో చౌరస్తా మార్మోగింది. ఈ కార్యక్రమంలో వల్లహరీష్, కలిదిండి రోజా, శ్రీనివాస్ గౌడ్, దారుగుపల్లి నరేష్, రమేష్ గౌడ్, పార్నంది శ్రీకాంత్, అలాఉద్దీన్ పటేల్, బాబు మోహన్, మల్లేష్, సంగారెడ్డి, రామకృష్ణ గౌడ్, గోపరాజు శ్రీనివాస్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనకు హాజరయ్యారు.

# ఐదవ సారి నామినేషన్ దాఖలు చేసిన వాకిటి శ్రీధర్

## వందలాదిమంది అభిమానులు వార్డు ప్రజలతో కలిసి భారీగా ర్యాలీ







**వనపర్తి బ్యూరో సిటి టైమ్స్ జనవరి 30**

**వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వాకిటి శ్రీధర్ 5 వసారి తన నామినేషన్ ను శుక్రవారం దాఖలు చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే సీనియర్ కౌన్సిలర్ గా వాకిటి శ్రీధర్ మరోసారి 30 వ వార్డు నుండి బరిలో నిలిచారు. శుక్రవారం వనపర్తి పట్టణంలో వార్డు ప్రజలు. తన అభిమానులతో పెద్ద ఎత్తున తరలివచ్చి రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 వ వార్డు అభివృద్ధికి మరోసారి అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని వార్డు ప్రజలకు ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు.**

# ప్రతి ఒక్కరూ గాంధీ చూపిన బాటలో నడవాలి

*** పిజేఆర్ స్టేడియంలో ఘనంగా మహాత్మ గాంధీ 78వ వర్ధంతి**
*** విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి, జనవరి 30 (సిటీటైమ్స్):**

అహింస అనే ఆయుధంతో సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భారతదేశానికి దాస్య శృంఖలాల నుంచి విముక్తి కలిగించిన జాతిపిత మహాత్మ గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. మహాత్మ గాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని పిజేఆర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్, కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, హమీద్ పటేల్, నార్నె శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ చందానగర్ బస్‌స్టాప్ వద్ద గతంలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని రోడ్డు విస్తరణ, ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా అక్కడి నుంచి తొలగించాల్సి వచ్చిందని, తన సూచనల మేరకు పిజేఆర్ స్టేడియంలో నూతనంగా పునఃప్రతిష్ఠించడంతో ఈ ఏడాది వర్ధంతి వేడుకలను అక్కడే నిర్వహించుకున్నామని తెలిపారు. అహింస మార్గంలో నడిచి, సత్యాన్ని ఆయుధంగా మార్చి దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహానుభావుడు గాంధీ అని, ఆయన జీవనమే జాతికి శాశ్వత సందేశమని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి పెదాలపై చిరునవ్వు చూడాలన్న సంకల్పంతో గాంధీ చూపిన మార్గంలోనే దేశం ముందుకు సాగాలని, శాంతియుత మార్గం ద్వారానే స్థిరమైన విజయం సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మహాత్మ గాంధీజీ చూపిన బాటలో పయనిద్దాం

**బాపు కలలుకన్న స్వతంత్ర భారతాన్ని నిజం చేద్దాం**
**కొలన్ హన్మంత్ రెడ్డి పిలుపు**
**మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**

**కుత్బుల్లాపూర్, సిటీటైమ్స్:**

దేశానికి మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యం, త్యాగ భావనలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని, మహాత్మ గాంధీజీ చూపిన బాటలో పయనిద్దామని, బాపు కలలుకన్న స్వతంత్ర భారతాన్ని నిజం చేద్దామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల విలేజ్‌లో పరిధిలోని మహాత్మా గాంధీ విగ్రహానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సమానత్వం, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గాంధీజీ కలలుగన్న స్వతంత్ర భారతాన్ని నిజం చేయడమే మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్, డాక్టర్ అబిజెజేమ్స్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, ఎస్ పండరి రావు, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, బి శివకుమార్, ఎండి లాయక్, ఎండి జాకీర్, సంతోష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులూ బాలప్ప, రంగన్న, సిద్ధనోల సంజీవ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, ప్రవీణ్, ఆకుల హరికిరణ్, డి నాగిరెడ్డి, కరణ్, చందు, రాజు చారి, గఫ్ఫార్, ఖలీమ్, పెంటయ్య ముదిరాజ్, అనిల్, జి ఆంజనేయులు, సంతోష్ చారి, పిట్ల ప్రవీణ్ కుమార్, బిఆర్ లక్ష్మణ్, ఆనంద్ కుమార్, బి దశరథ్, సత్యనారాయణ, సంతోష్ కుమార్లక్ష్మి, నాగలక్ష్మి, రేవతి తదితరులు పాల్గొన్నారు.



సిటీటైమ్స్
తెలుగు దినపత్రిక

## ఒక్క క్షణం నిర్లక్ష్యం... యువ లారీ డ్రైవర్ బలి

*** డంపింగ్ యార్డ్ సమీపంలో టిప్పర్‌కు ఢీకొన్న లారీ**

*** క్యాబిన్ నుజ్జునుజ్జు... డ్రైవర్ అక్కడికక్కడే మృతి**

**శేరిలింగంపల్లి, జనవరి 30 (సిటీటైమ్స్) :**




గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టినాగులపల్లి డంపింగ్ యార్డ్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో యువ లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శుక్రవారం కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేపీహెచ్‌బీ వెంకటరమణ కాలనీలో నివాసముంటున్న తన్నీరు శివప్రసాద్ కుమారుడు తన్నీరు కార్తీక్ (18) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బాబాయ్ వద్దనే ఉంటూ వృత్తిగా డ్రైవింగ్ చేస్తున్న కార్తీక్ శుక్రవారం వట్టినాగులపల్లి వైపు లారీతో వెళ్తుండగా డంపింగ్ యార్డ్ సమీపంలో ఎదురుగా వెళ్తున్న టిప్పర్ డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో లారీ టిప్పర్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జు కాగా, డ్రైవింగ్ క్యాబిన్‌లో చిక్కుకున్న కార్తీక్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలపై మృతుడి తండ్రి శివప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## హారన్‌లకు బ్రేక్... గాంధీకి మౌన నివాళి

*** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సైబరాబాద్ అంతటా రెండు నిమిషాల నిశ్శబ్దం**

*** పోలీసుల ఏర్పాట్లతో పాటు ప్రజల స్వచ్ఛంద సహకారం**

*** ప్రధాన జంక్షన్లన్నీ ఒక్కసారిగా ప్రశాంతం**





**సైబరాబాద్, జనవరి 30 (సిటీటైమ్స్):**

మహాత్మా గాంధీ వర్ధంతి రోజున సైబరాబాద్ నగరం అరుదైన దృశ్యానికి సాక్ష్యంగా నిలిచింది. శాంతి, అహింస, సహనం అనే గాంధీజీ విలువలకు గౌరవ సూచకంగా నగరవ్యాప్తంగా రెండు నిమిషాల మౌనం పాటించారు. ఉదయం ఖచ్చితంగా 11 గంటలకు సైరన్ మోగగానే రోజూ హారన్‌ల శబ్దాలతో మార్మోగే రహదారులు ఒక్కసారిగా నిశ్శబ్దంలోకి వెళ్లాయి. ఎలాంటి బలవంతం లేకుండా వాహనదారులు వాహనాలను నిలిపి మౌనం పాటించగా, పాదచారులు కూడా క్షణకాలం ఆగి గాంధీజీకి నివాళి అర్పించారు. • ప్రధాన కూడళ్లలో నిశ్శబ్దం: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సైబర్ టవర్స్, ఖాజాగూడ, ఐకియా రోటరీ, గచ్చిబౌలి, బోటానికల్ జంక్షన్, నార్సింగి రోటరీ, ఆల్విన్, మియాపూర్, బాచుపల్లి, చందానగర్, బీహెచ్‌ఈఎల్, కూకట్‌పల్లి వైజంక్షన్, జేఎన్‌టీయూ చౌరస్తా, సురారం, గాజులరామారం వంటి ప్రధాన జంక్షన్ల వద్ద ట్రాఫిక్ పోలీసులు ముందుగా ఏర్పాట్లు చేసి వాహనాలను క్రమబద్ధంగా నిలిపారు. • ప్రజలే ముందుకు: హారన్ వేయకుండా వాహనాలు నిలపడం, మౌనంగా నిలబడడం ప్రజల అంతరంగ స్పందనగా మారింది. • ప్రాంతాలవారీగా స్పందన: జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని షాపూర్ నగర్ చౌరస్తాలో లా అండ్ ఆర్డర్ పోలీసులు మౌనం పాటించగా, స్థానికులు స్వచ్ఛందంగా భాగస్వాములయ్యారు. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని షిర్డీహిల్స్ రోడ్డుపై కూడా వాహనదారులు, నివాసితులు కలిసి రెండు నిమిషాల నిశ్శబ్దాన్ని పాటించారు. • సజావుగా ముగింపు: మౌనం అనంతరం ట్రాఫిక్‌ను క్రమబద్ధంగా పునరుద్ధరించడంతో ఎక్కడా అసౌకర్యం కలగలేదు. ఈ రెండు నిమిషాల నిశ్శబ్దం గాంధీజీ బోధించిన శాంతి మార్గం ఇప్పటికీ ప్రజల హృదయాల్లో జీవించేస్తోందని స్పష్టంగా చాటిచెప్పింది.

## మహాత్మా గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు

**వనపర్తి జనవరి 30 (సిటీ టైమ్స్)**



వనపర్తి మండలంలోని అచ్యుతాపురం గ్రామంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్పంచ్ శాంతయ్య మాట్లాడుతూ భారతావానికి ఆ మహనీయుడు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతయ్య,చంద్రయ్య వార్డు మెంబర్ ఆశన్న నాయుడు బిఆర్ఎస్ నాయకులు రామస్వామి శ్రీనివాసు విష్ణువర్ధన్ రెడ్డి, చంద్రయ్య కృష్ణయ్య, ఆంజనేయులు సీతారాములు గౌడ్, వెంకటయ్య శేఖర్ నీలయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అనాధ పిల్లల చదువులకు ఆర్థిక సాయం చేసిన సర్పంచ్ తుమ్మటి ఆండాలు కృష్ణ

**ఉప్పల్ జనవరి 30 (సిటీ టైమ్స్)**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ సర్పంచ్ అయినటువంటి తుమ్మటి ఆండాలు కృష్ణ గారు అమ్మానాన్న అనాధ సేవ ట్రస్ట్ లోని అనాధ పిల్లల చదువులకు అనాధ వృద్ధుల ఆరోగ్య విషయాలకు ఆర్థిక సహకారం 25000/ రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మటి కృష్ణగారు మాట్లాడుతూ సాటి మనుషులకు సహకారం చేయడంలోనే తృప్తి ఉందని తుమ్మలూరు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు. సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయం





*** మియాపూర్, చందానగర్ డివిజన్లలో భూగర్భ డ్రైనేజీ పనులకు వేగం**

*** రూ.5.54 కోట్లతో కొత్త పైప్‌లైన్ నిర్మాణం**

*** సమస్యలేని కాలనీలే లక్ష్యం: పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి, జనవరి 30 (సిటీటైమ్స్):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏళ్ల తరబడి ప్రజలను వేధిస్తున్న భూగర్భ డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. మియాపూర్, చందానగర్ డివిజన్లలో కలిపి మొత్తం రూ.5.54 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులు, కాలనీల జీవన ప్రమాణాన్ని పూర్తిగా మార్చనున్నాయి. మియాపూర్ డివిజన్ పరిధిలో రూ.4.70 కోట్లతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు, అలాగే చందానగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ, సత్య ఎన్‌క్లేవ్, శంకర్ నగర్ కాలనీల్లో రూ.84 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, నార్నె శ్రీనివాసరావు, జలమండలి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, నిత్యం పొంగుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రాంతాలకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ డ్రైనేజీ పనులు చేపడుతున్నామని స్పష్టం చేశారు. కాలనీవాసుల వినతులు, ప్రజాప్రతినిధుల సూచనలను పరిగణలోకి తీసుకుని దశలవారీగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను విస్తరిస్తామని తెలిపారు. డ్రైనేజీ సమస్య పరిష్కారంతో పాటు స్వచ్ఛమైన తాగునీటి సరఫరా కూడా ప్రభుత్వ లక్ష్యమని, మౌలిక వసతుల కల్పనలో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడబోమని స్పష్టంగా పేర్కొన్నారు. పనుల్లో జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జలమండలి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని సమస్యలేని, ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్ నారాయణ, మేనేజర్లు, నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాద బాధితుడికి చేయూతే అసలైన మానవత్వం

*** రోడ్డు ప్రమాదం జరిగితే భయపడొద్దు... సహాయం చేసినవారికి చట్టపరమైన రక్షణ**

*** గుడ్ సమరిటన్ పథకం కింద రూ.5వేల నగదు బహుమతి**

*** సహాయం చేసిన వారిపై పోలీసుల వేధింపులు ఉండవని ట్రాఫిక్ పోలీసుల స్పష్టం**

**శేరిలింగంపల్లి, జనవరి 30 (సిటీటైమ్స్):**

రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు చాలా మంది భయంతో పక్కకు తప్పుకుంటున్నారని, కానీ ప్రమాద బాధితుడికి తక్షణ సహాయం చేయడమే అసలైన మానవత్వమని మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజల్లో ఉన్న భయాలను తొలగించేందుకు, గుడ్ సమరిటన్ పథకంపై అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమాన్ని మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించారు. మాదాపూర్ 100 ఫీట్ రోడ్‌పై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని ఈ అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏడీసీపీ జి. హన్మంతరావు, ఏసీపీ కె. చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని ప్రజలతో నేరుగా మాట్లాడారు. రోడ్డు ప్రమాదం జరిగితే గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించడంలో సహాయం చేసిన వారిపై ఎలాంటి పోలీస్ కేసులు నమోదు చేయబోవని, విచారణల పేరుతో ఇబ్బందులు పెట్టే ప్రసక్తే లేదని అధికారులు స్పష్టంగా చెప్పారు. ప్రమాద బాధితుడి ప్రాణాలు కాపాడడమే ప్రధాన లక్ష్యమని, ఇందుకు ముందుకు వచ్చే వారిని చట్టం పూర్తిగా రక్షిస్తుందని వివరించారు. ప్రమాద సమయంలో మొబైల్ ఫోన్లతో వీడియోలు తీసే వృత్తిని విడిచిపెట్టి, వెంటనే అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడం లేదా గాయపడిన వ్యక్తిని సమీప ఆసుపత్రికి చేర్చడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. కేంద్ర ప్రభుత్వ గుడ్ సమరిటన్ పథకం కింద ప్రమాద బాధితుడికి సహాయం చేసిన వ్యక్తికి రూ.5,000 నగదు బహుమతి ఇవ్వడంతో పాటు, చట్టపరమైన పూర్తి రక్షణ కల్పిస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ఒక్క నిమిషం ఆలస్యం కూడా ప్రాణాంతకంగా మారుతుందని పోలీసులు హెచ్చరించారు. భయం, అనుమానాలు పక్కనపెట్టి ప్రజలు ముందుకు వచ్చి




సహాయం చేస్తే ఎన్నో ప్రాణాలు నిలబెట్టవచ్చని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ట్రాఫిక్ అధికారులు, సిబ్బందిని మాదాపూర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ అభినందించారు.

## గచ్చిబౌలిలో ప్రశాంతంగా ముగిసిన 72వ జాతీయ మహిళల కబడ్డీ పోటీలు

**ముగింపు కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, వాకిటి శ్రీహరి**

**పటిష్ట భద్రతతో పోటీలు సజావుగా పూర్తి చేసిన సైబరాబాద్ పోలీసులు**






**సైబరాబాద్, జనవరి 30 (సిటీటైమ్స్):**

దేశవ్యాప్తంగా మహిళా కబడ్డీ క్రీడాకారుల ప్రతిభకు వేదికగా నిలిచిన 72వ జాతీయ మహిళల కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలు గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం ప్రశాంతంగా ముగిశాయి. పలు రాష్ట్రాల నుంచి వచ్చిన జట్లు ఉత్కంఠభరిత పోటీలతో ప్రేక్షకులను అలరించాయి.పోటీల ముగింపు కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరై విజేత జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మహిళా క్రీడాకారులు చూపిన పోరాట స్ఫూర్తి, క్రీడా నైపుణ్యాన్ని వారు ప్రత్యేకంగా ప్రశంసించారు. మహిళా క్రీడలకు ఇటువంటి జాతీయ స్థాయి పోటీలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయని పేర్కొన్నారు.పోటీల నిర్వహణ మొత్తం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సైబరాబాద్ పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. స్టేడియం పరిసరాల్లో భద్రతా సిబ్బంది మోహరింపు, ట్రాఫిక్ నియంత్రణ, నిరంతర నిఘాతో పోటీలు సజావుగా సాగాయి. క్రీడాకారులు, ప్రేక్షకులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పోలీసులు సమర్థంగా విధులు నిర్వహించారు.జాతీయ స్థాయిలో మహిళా కబడ్డీ అభివృద్ధికి ఈ ఛాంపియన్‌షిప్ కీలక మైలురాయిగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లకు హైదరాబాద్ వేదికగా నిలవనున్నట్లు వెల్లడించారు.

## బాచుపల్లి ప్రభుత్వ భూమిలో భారీ భవన నిర్మాణం

**(సిటీటైమ్స్ ఎఫెక్ట్)**

***సిటీటైమ్స్ కథనానికి స్పందించిన రెవిన్యూ ఇన్స్పెక్టర్***


***ఆక్రమణలపై బాచుపల్లి పోలీసులకు ఆర్ఐ ఫిర్యాదు***

***భూ కబ్జా కేసు నమోదు చేసిన బాచుపల్లి పోలీసులు***

**బాచుపల్లి, సిటీటైమ్స్:**

బాచుపల్లి ప్రభుత్వ భూమిలో భారీ భవన నిర్మాణం శీర్షికన సిటీటైమ్స్ పత్రికలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి రెవిన్యూ ఇన్స్పెక్టర్ స్పందించారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో ప్రభుత్వ భూమి ఆక్రమించారని ఆర్ఐ ఫిర్యాదు చేయడంతో భూ కబ్జా కేసు నమోదైంది. నిజాంపేట్ సర్వే నెంబర్ 109 లోని ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తూ ఓ బిల్డర్ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మిస్తున్న భవనంపై సిటీటైమ్స్ దిన పత్రికలో వార్తా కథనం ప్రచురించడంతో రెవిన్యూ జిల్లా అధికారులు స్పందించడం, వారి ఆదేశాల మేరకు బాచుపల్లి రెవిన్యూ ఇన్స్పెక్టర్ భానుచందర్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ మేరకు బాచుపల్లి పోలీస్ లు భవన నిర్మాణదారుడు మహేంద్ర కుమార్ చౌదరిపై భూ కబ్జా కేసు నమోదు చేశారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని ఎంతటి వారైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని బాచుపల్లి ఆర్ ఐ భానుచందర్ ఈ సందర్భంగా హెచ్చరించడం గమనార్హం.

## 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కడమంచి మమత శేఖర్



**వనపర్తి జనవరి 30 (సిటీ టైమ్స్)**

వనపర్తి పట్టణలో మున్సిపల్ కౌన్సిలర్ ఎలక్షన్ లో 9 వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా కడమంచి మమత శేఖర్ నామినేషన్ చేశారు. మున్సిపల్ ఆఫీసులో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. గత ప్రభుత్వాలు చేస్తున్న పాలకులు మున్సిపల్ కౌన్సిలర్లు సరిగా పనిచేయడం లేదని వార్డుల దుస్థితి చాలా ఇబ్బందికరంగా ఉన్నది కాబట్టి నూతనంగా వేసిన నామినేషన్ అభ్యర్థి కడమంచి మమత శేఖర్ మాట్లాడుతూ . 9 వ వార్డు లో సమస్యలపై నిత్యము నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల శ్రేయస్సు కొరకు రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు నిధులు లోన్స్, ఇన్సూరెన్స్, ప్రతి ఒక్కటి కేంద్ర ప్రభుత్వం పథకాలు ఇస్తుంది కాబట్టి ఈ పథకాల ద్వారా నిరుపేదలైన కుటుంబాలకు కచ్చితంగా అందేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు నుంచి యామన్ రవితేజ విజయ్ కమ్మరి శివ రాము చందు తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ సమ్మక్క జాతరలో పోటెత్తిన భక్తజనం



**భీమదేవరపల్లి, జనవరి 30( సిటీ టైమ్స్ )**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో సమ్మక్క జాతరలో శుక్రవారం కూడా భక్తజనం భారీగా తరలి వచ్చారు గురువారం నాడు సమ్మక్క గద్దకు వచ్చిన కార్యక్రమానికి లక్షల మంది భక్తులు హాజరు కావడంతో ఈ కార్యక్రమాన్ని హాజరు కాకపోయినా భక్తులు శుక్రవారం నాడు జాతరలో కొలువైన సారలమ్మ సమ్మక్కలతో పాటు కొలువైన దేవతలందరికీ భక్తులు నిలువెత్తు బెల్లం సమర్పించి మొక్కులు అప్పజెప్పుకున్నారు జాతర చైర్మన్ జక్కుల ఐలయ్య సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి ఈవో కిషన్ రావు ముల్కనూరు, వంగర ఎస్ఐలు రాజు, దివ్యలు పర్యవేక్షించారు ఈ సందర్భంగా జాతర చైర్మన్ జక్కుల ఐలయ్య మాట్లాడుతూ సమ్మక సారలమ్మ జాతరను విజయవంతం చేసిన అన్ని శాఖల అధికారులకు ముల్కనూర్ గ్రామం పంచాయతీ సిబ్బందికి భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు

## మున్సిపాలిటీలో నూతన మార్పు రావాలి

### మూడోవాడు అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన టిఆర్పి పార్టీ అభ్యర్థిగా ఎండి రఫిక్



**కొత్తకోట సిటీ టైమ్స్ జనవరి 30:**

మున్సిపాలిటీలో నూతన మార్పు రావాలని,మూడవ వార్డులో ప్రతి గడపగడపకు కత్తెర గుర్తు టిఆర్పి పార్టీ నినాదం చేరాలని టీఆర్పి పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్ తెలిపారు.* వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు టిఆర్పి పార్టీ 3వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా ఎండి రఫిక్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... *ఎన్నికల్లో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీల యువతకు రాజకీయ అవకాశాలు కల్పించడమే పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కత్తెర గుర్తు ను వార్డు ప్రజలు అభ్యర్థి ఎండి రఫీక్ ను ఆదరించి దీవించాలని అన్నారు. *ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే అన్ని వర్గాల ప్రజలకు రాజకీయ భాగస్వామ్యం అవసరమని అన్నారు.యువత రాజకీయాల్లో రావాలి చురుకుగా పాల్గొనాల్సిన అవసరం ఉందని,యువత సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ వారికి అండగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరాజ్ దయానంద్, పార్టీ నాయకులు మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పునఃప్రారంభంపై స్పందించని అధికారులు



**తెల్లాపూర్, జనవరి 30 (సిటీటైమ్స్):**

తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేసీఆర్ నగర్ ఫేజ్ -2లో అంగన్వాడీ కేంద్రాన్ని వెంటనే మళ్లీ రీ-ఓపెన్ చేయాలని స్థానిక కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. సుమారు 15 వేల కుటుంబాలు నివసిస్తున్న ఈ పెద్ద కాలనీలో అంగన్వాడీ కేంద్రం లేకపోవడం వల్ల గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలకు అందాల్సిన పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలు పూర్తిగా నిలిచిపోయాయని, దీని ప్రభావం మహిళలు మరియు చిన్నారులపై ఎక్కువగా పడుతోందని కాలనీ వాసులు చెబుతున్నారు. అంగన్వాడీ కేంద్రం లేకపోవడం వల్ల దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుండటంతో సమయం, ఖర్చు వృథా అవుతోందని వారు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమస్యపై తక్షణమే స్పందించి అంగన్వాడీ కేంద్రాన్ని తిరిగి ప్రారంభించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## వసతిగృహం నుంచి అదృశ్యమై.. విగతజీవిగా మారి




సిటీటైమ్స్ ; ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతిగృహం నుంచి అదృశ్యమైన ఓ విద్యార్థి విగతజీవిగా మారిన ఘటన ఇది. ఖమ్మం గ్రామీణ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన పస్తాం సాగర్, రమ్య దంపతుల పెద్ద కుమారుడు సంజయ్‌కుమార్(17), చిన్న కుమారుడు అరుణ్‌కుమార్ ఖమ్మం ఎన్నెస్పీ క్యాంపులోని హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నారు. బుధవారం సాయంత్రం పాఠశాల నుంచి వసతి గృహానికి వచ్చిన తర్వాత వీరిద్దరూ గొడవపడ్డారు. అన్న కొట్టడంతో అరుణ్ బయటకు వెళ్లిపోయాడు. తర్వాత భయంతో సంజయ్ కూడా వెళ్లిపోయాడు. రాత్రి 9 గంటలకు అరుణ్ తిరిగి వసతి గృహానికి చేరుకున్నా సంజయ్ రాలేదు. హాస్టల్ సిబ్బంది గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం వేణుగోపాల్‌నగర్ సమీపంలోని సాగర్ కాలువలో బాలుడి మృతదేహాన్ని గుర్తించి ఖమ్మం సర్వజనాసుపత్రికి తరలించారు. హాస్టల్ వార్డెన్, సిబ్బంది నిర్లక్ష్యం వల్లే తమ కుమారుడు చనిపోయాడని బాలుడి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. విద్యార్థి సంఘాల నాయకులు వారికి మద్దతుగా మార్చురీ వద్ద ఆందోళన నిర్వహించారు. పోలీసులకు, వారికి మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఆర్డీవో నరసింహారావు, ఎస్సీ అభివృద్ధి శాఖ డీడీ జి.జ్యోతి, సీపీఐ నాయకులు బాగం హేమంతరావు కుటుంబ సభ్యులతో మాట్లాడారు. రూ.3లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి పొరుగు సేవల కింద ఉద్యోగం ఇస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# జాతిపిత మహాత్ముడి ఆశయాలను కొనసాగిద్దాం

### -- సర్పంచ్ సత్తూరి నాగలక్ష్మి నరేందర్ గౌడ్





**పానగల్ సిటీటైమ్స్ జనవరి 30:**

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో గాంధీ విగ్రహానికి స్థానిక సర్పంచ్ సత్తూరి నాగలక్ష్మి నరేందర్ గౌడ్, తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి, ఎంపీడీవో గోవిందరాజు, మండల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పూల మాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు, ఈ సందర్భంగా సర్పంచ్ నాగలక్ష్మి మాట్లాడుతూ దేశం కోసం మహాత్ముడు తన జీవితాన్ని ధారపోశారని, ఇది ఎంతోమందికి స్ఫూర్తినిస్తుందన్నారు, అహింస మార్గం, శాంతియుత పోరాటాల ద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన ఘనత మహాత్మా గాంధీకి చెందిందని, నేటి యువత దేశం నాకేమిచ్చిందని కాకుండా దేశం కోసం నేను ఏం చేశానని ఆలోచించుకోవాలన్నారు, యువత మంచి మార్గాన్ని ఎంచుకొని దేశ భవిష్యత్తుకు ఉపయోగపడాలని ఆమె కోరారు, అనంతరం టీబీ వ్యాధి నివారణకై ప్రతిజ్ఞ చేశారు, కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామచందర్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**కుష్టి వ్యాధి నిర్మూలనకు కృషి చేద్దాం.... : జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి ......** గ్రామాలలో కుష్టి వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి కోరారు. శుక్రవారం పానగల్ మండలంలోని అన్నారం గ్రామంలో సందర్శించిన ఆయన మహాత్ముడి వర్ధంతి సందర్భంగా ఆరోగ్య ఉప కేంద్రంలో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు, సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ప్రత్యేక 13 రోజులపాటు కుష్టువాది నిర్మూలన కోసం, వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మందులు ఇచ్చి వ్యాధి నయం చేసే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు,

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారిని డాక్టర్ పరిమళ, సర్పంచ్ మహ్మద్ వహీద్ మండల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, ఆయుష్ వైద్యాధికారిని మైథిలి, హెల్త్ అసిస్టెంట్ రేవతి, వైద్య సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సామాజిక సేవ లో భాగస్వాములు కావాలి





**యువత సంకల్పిస్తే సాధించలేనిది ఏదీ లేదు**
**ఏదుల సర్పంచ్ పరుశరాముడు యాదవ్ కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందేళ్ళ అర్జున్ యాదవ్**
**వనపర్తి బ్యూరో**
**సిటి టైమ్స్ జనవరి 30..**

విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని యువత సంకల్పిస్తే సమాజంలో సాధించలేనిది ఏదీ లేదని ఏదుల సర్పంచ్ పరశురాముడు యాదవ్ వనపర్తి కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందేళ్ళ అర్జున్ యాదవ్ అన్నారు..వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో ఎడ్యుకేషన్) ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏదుల గ్రామంలో ఏడు రోజులపాటు శీతాకాల స్పెషల్ క్యాంప్ శుక్రవారం ప్రారంభమైంది ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో ఎడ్యుకేషన్) వనపర్తి ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 2 & 4 ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు శీతాకాల శిబిరం నిర్వహిస్తున్నట్లు ఏదుల గ్రామ సర్పంచ్ పరుశ రాముడు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏదుల మండల ఎంపీడీవో రఘు రాములు, కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్ హాజరయ్యారు ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ ఎన్ యస్ యస్ విద్యార్థి, వనపర్తి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యేకుందేళ్ళ అర్జున్ యాదవ్ మాట్లాడుతూ.... ఎన్ యస్ యస్ అనేది విద్యార్థి దశలో సేవా భావాన్ని పెంపొందించడానికి, విద్యార్థుల్లో సామాజిక స్పృహ కలుగుతుందన్నారు. యువత తలుచుకుంటే ఈ దేశ తలరాత మారుతుందని అది యన్ యస్ యస్ ద్వారా సాధ్యపడుతుందని తెలియజేశారు. ఏదుల గ్రామంలో ఎన్ఎస్ఎస్ సేవలు చాలా అవసరమని పూర్వ విద్యార్థి గా చాలా గర్వంగా సొంత గ్రామం లో నిర్వహిస్తునందుకు ఎంతోసంతోషంగాను వుందన్నారు.గ్రామ సర్పంచ్ పరుశరాముడు మాట్లాడుతూ మా గ్రామాల్లో పనిచేసి మరియు వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు, ముఖ్యంగా ప్రజల్లో మూఢనమ్మకాలు మరియు బాల్యవివాహాలపై మరియు బహిరంగ మల విసర్జన, వివిధ రకాల సీజనల్ వ్యాధులు, ఇంకుడు గుంతల ఆవశ్యకత, మరియు గ్రామ సమగ్ర సర్వే లాంటి అంశాలపై అవగాహన నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి యాదగిరి, పంచాయతీ సెక్రెటరీ రంగస్వామి, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, జిల్లా పరిషత్ పాఠశాల పిటి రాజేందర్, కె.రమేష్ యాదవ్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్స్ మరియు ఏదుల గ్రామ వార్డు మెంబర్లు మరియు విద్యార్థిని, విద్యార్థులు ఇతరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలి:ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**గట్టుకాడిపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే దంపతులు**
**స్వామి వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు అందజేత**
**వనపర్తి బ్యూరో**
**సిటి టైమ్స్ జనవరి 30**

గట్టు కాడిపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలతో వనపర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులు ఆరోగ్యం అష్టైశ్వర్యాలతో ముందుకు సాగాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దంపతులు స్వామివారిని వేడుకున్నారు.ఖిల్లా ఘణపురం మండలం గట్టుకాడిపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, శారదా రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి కైంకర్యాలను నిర్వహించారు కళ్యాణ మహోత్సవంలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే దంపతులకు మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు దాదాపు మూడు గంటల పాటు కొనసాగిన కళ్యాణ మహోత్సవంలో తలంబ్రాలు, జీలకర్ర బెల్లం, మాంగళ్య ధారణ కార్యక్రమాలను వేద పండితులు ఎమ్మెల్యే దంపతులతో ప్రత్యేకంగా చేయించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు అనంతరం వేద పండితులు దంపతులకు వేద ఆశీర్వాదాలు అందించారు అనంతరం భక్తులతో కలిసి వారు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, భక్తులు మహిళలు, యువకులు పెద్దలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## దేశానికి గాంధీ చేసిన సేవలు స్మరించిన పర్స శ్యామ్ రావు



**తెల్లాపూర్ , జనవరి 30 (సిటీటైమ్స్):**

గాంధీ వర్ధంతి సందర్భంగా తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఉస్మాన్ నగర్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి సంగారెడ్డి డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు శుక్రవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా స్మరించుకున్నారు. అనంతరం పర్స శ్యామ్ రావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ చేసిన త్యాగాలు, సేవలు అమోఘమని అన్నారు. అహింస, సత్యం, శాంతి మార్గాలను ప్రపంచానికి చూపిన మహానాయకుడు గాంధీ అని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవడం నేటి తరానికి అత్యంత అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలి: ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి



**పటాన్‌చెరు, జనవరి 30 (సిటీటైమ్స్):**

మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, 10 యేండ్లు ప్రజల సొమ్మును దోచుకున్న బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల, ఇస్నాపూర్, ఇంద్రేశం, జిన్నారం, గడ్డపోతారం మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడుతూ.. ప్రజలు మార్పు కోసం బీజేపీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే మునిపాలిటీల అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ రెండేళ్లు మునిపాలిటీల్లో పైస పని కాలేదన్నారు. జిల్లాలో ఎంపీ, ఎమ్మెల్సీ తాను ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, బీజేపీ నేతలు శివారెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, మున్సిపాలిటీ ఇంచార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి



**వనపర్తి సిటీ టైమ్స్ జనవరి 30**

వనపర్తి పట్టణంలోని 29 వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గా భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి శుక్రవారం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అభ్యర్థికి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని,వార్డు అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని ఆమె తెలిపారు

## ముమ్మరంగా మెగా ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్

**–నేటి వరకూ 9840 మెట్రిక్ టన్నుల అదనపు వ్యర్థాల తరలింపు**





**హైదరాబాద్,జనవరి 30,(సిటీ టైమ్స్):**

జిహెచ్ఎంసి ప్రత్యేక మెగా సానిటేషన్ డ్రైవ్ ముమ్మరంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకూ జీహెచ్ఎంసీ పరిధి 300 వార్డులలోనీ మొత్తం 6255 ఏరియాలు,పాయింట్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్ లు, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ లు, పార్క్ లలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టగా, ఇప్పటి వరకు అదనంగా 7372 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు, 2468 నిర్మాణ వ్యర్థాలు మొత్తం 9840 మెట్రిక్ టన్నుల అదనపు వ్యర్థాల తరలింపు చేపట్టారు. జోనల్ కమిషనర్ లు, డిప్యూటీ కమిషనర్ లు క్షేత్ర స్థాయిలో డ్రైవ్ ను పర్యవేక్షించారు.

# ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక అవుతాం





**ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం సాగిస్తున్నాం ప్రజలకు ఉత్తమ సేవలు అందించడమే మా ఎజెండా డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**

**వనపర్తి సిటీ టైమ్స్ జనవరి 30**

మున్సిపాలిటీ ఎన్నికల్లో బీసీ పొలిటికల్ జెఏసి బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల పక్షాన సమస్యలపై ప్రశ్నించే గొంతుక అవుతారని, ప్రజలకు ఉత్తమ సేవలు అందించడమే మా ఎజెండా అని జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 3వ వార్డు నుంచి బీసీ పొలిటికల్ జెఏసి కౌన్సిలర్ అభ్యర్థిగా దేవర శివ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. పాత బజార్ నుంచి బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు వార్డు ప్రజలతో కలిసి భారీ ర్యాలీతో మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా పట్టణంలో ప్రజలకు విద్య, వైద్యంతో పాటు ఏ సమస్య వచ్చినా బీసీ పొలిటికల్ జేఏసీ ముందు వరుసలో ఉండి సమస్యల పరిష్కారానికి పోరాటం సాగించిందన్నారు.గత మున్సిపల్ కౌన్సిల్ లో అన్ని పార్టీల కౌన్సిలర్లు ప్రజాధనాన్ని కొల్లగొట్టడంతో పాటు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు.బీసీ పొలిటికల్ జేఏసీ చేసిన పోరాట ఫలితమే నేడు పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు మళ్లీ మొదలయ్యాయని, అలాంటి మాకు ఒకసారి ప్రజలు అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని పార్టీల అభ్యర్థులు గెలుపొందిన తర్వాత వారి వ్యక్తిత్వాన్ని నిర్మించుకుంటారు కానీ, బీసీ పొలిటికల్ జేఏసీ మాత్రం అలా కాదన్నారు. మొదటగా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటం చేసిన తర్వాతే ఎన్నికల బరిలో నిలుస్తూ రాజకీయంగా ముందుకు వస్తున్నామన్నారు. మూడో వార్డు తరపున బరిలో ఉన్న బీసీ పొలిటికల్ జేఏసీ పట్టణ అధ్యక్షుడు దేవర శివను ప్రజలు ఆశీర్వదిస్తే కౌన్సిలర్ గానే కాకుండా ఉన్నత స్థానంలో ఉండి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వంతో, మంత్రులతో, స్థానిక ఎమ్మెల్యేలతో బీసీ పొలిటికల్ జేఏసీకి ఉన్న అనుబంధాన్ని ఉపయోగించి పట్టణ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు వివి గౌడ్, ధర్మేంద్ర సాగర్, నారాయణ సాగర్, నాగరాజు, నరేందర్ సాగర్, పేట శివ యాదవ్, రాజోలి సురేష్, మహబూబ్, చాంద్ పాషా, బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సాధికారత సాధించిన మహిళలే తెలంగాణ ప్రగతికి పునాది

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్



**బంజారాహిల్స్, జనవరి 30, (సిటీ టైమ్స్):**

పారిశ్రామిక మరియు వ్యాపార రంగాల్లో పోటీపడి సాధికారత సాధించిన మహిళలే తెలంగాణ ప్రగతికి పునాది అని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ప్రముఖ సౌందర్య నిపుణురాలు రమణి పెనుబాల ఏర్పాటు చేసిన మీయోరీ సెలూన్ & అకాడమీ ను శుక్రవారం ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలకు ఉజ్వలమైన మరియు సమానమైన భవిష్యత్తు అందించేందుకు, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే పలు ప్రభావవంతమైన విధానాలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం దృఢంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు.అకాడమీ నిర్వాహకురాలు రమణి పెనుబాలను అభినందించిన ఎమ్మెల్యే, ఈ సంస్థ ద్వారా యువతికి నాణ్యమైన శిక్షణ అందించి వారికి ఉత్తమ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. రమణి పెనుబాల మాట్లాడుతూ, చర్మ సంరక్షణ, మేకప్ అప్లికేషన్, హెయిర్ స్టైలింగ్, నెయిల్ కేర్, వాక్సింగ్, హెయిర్ అండ్ ఫేస్ ట్రీట్మెంట్స్ వంటి కోర్సుల్లో అనుభవజ్ఞులైన బోధకుల పర్యవేక్షణలో ఆచరణాత్మక శిక్షణ అందిస్తామని చెప్పారు. ఈ శిక్షణ ద్వారా యువతీయువకులు విజయవంతమైన కెరీర్‌ను ప్రారంభించేందుకు మార్గదర్శనం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వృద్ధి విశ్లేషకులు వేణు కళ్యాణ్, ప్రముఖ సంఘ సేవకులు భాను కిరణ్ పసుల, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధ్య రెడ్డి, టీడీపీ ప్రధాన కార్యదర్శి ఏ. విశ్వం తదితరులు పాల్గొన్నారు.

# నగర వీధుల నుంచి ఐఐటీ కలల దాకా

**కమిషనర్ ప్రత్యేక చొరవతో పారిశుద్ధ్య కార్మికుల పిల్లలకు తొలిసారి ఈ నెల 31 న ప్రత్యేక ఐఐటీ హైదరాబాద్ ఎక్స్‌పోజర్ విజిట్**

**– పారిశుద్ధ్య కార్మికుల పిల్లలకు కొత్త దిశ చూపుతున్న జిహెచ్ఎంసీ**



**హైదరాబాద్, జనవరి 30,(సిటీ టైమ్స్):**

కమిషనర్ ఆర్ వి కర్ణన్ ప్రత్యేక చొరవతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నగర పారిశుద్ధ్య కార్మికుల పిల్లల జీవితాల్లో ఆశల దీపం వెలిగించే వినూత్న కార్యక్రమానికి తొలిసారి శ్రీకారం చుట్టింది. దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలలో ఒకటైన ఐఐటీ హైదరాబాద్ ద్వారాలు ఈ పిల్లల కోసం తెరవడం ద్వారా, వారికి కేవలం క్యాంపస్ పర్యటన మాత్రమే కాకుండా, ఆశలు, అవకాశాలు, అపారమైన భవిష్యత్తుకు దారి చూపే అనుభవాన్ని జిహెచ్ఎంసీ కల్పిస్తోంది * జనవరి31 నిర్వహించనున్న ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిహెచ్ఎంసీ పరిధిలోని వివిధ సర్కిళ్ల నుంచి ఎంపికైన పారిశుద్ధ్య కార్మికుల పిల్లలు ఈ ప్రత్యేక ఎక్స్‌పోజర్ విజిట్‌లో పాల్గొననున్నారు. ఇది కేవలం ఫీల్డ్ విజిట్ మాత్రమే కాకుండా, నగరాన్ని నిశ్శబ్దంగా నిలబెట్టే కుటుంబాల పిల్లల మనసుల్లో పెద్ద కలలకు బీజం వేసే కార్యక్రమంగా నిలవనుంది.ప్రతిరోజూ తెల్లవారుజామునే లేచి హైదరాబాద్‌ను శుభ్రంగా ఉంచే కుటుంబాలకు ఈ పర్యటన ద్వారా ఒక గట్టి సందేశం జిహెచ్ఎంసి పంపనుంది. పారిశుద్ధ్య కార్మికుల పిల్లల కలలు కూడా ముఖ్యమే,సంకల్పం, సాధన వారి కలలను సాకారం చేసుకోవచ్చు అని చాటిచెప్పే ప్రయత్నమిది. ఐఐటీ అధ్యాపకులు, విద్యార్థులతో పరస్పర చర్య, అకడమిక్ భవనాలు, గ్రంథాలయాలు, ఇన్నోవేషన్ సెంటర్ల సందర్శన, ప్రేరణాత్మక సమావేశాల ద్వారా ఈ పిల్లలకు ఒక ప్రపంచ స్థాయి విద్యా వాతావరణాన్ని పరిచయం చేయనున్నారు. చాలా మంది పిల్లలకు ఇది తొలిసారి ప్రపంచ స్థాయి విద్యా సంస్థను చూడనున్న అనుభవం కావడం విశేషం ఇది వారి ఊహలను ప్రేరణగా మార్చే క్షణంగా నిలవనుంది.ఈ కార్యక్రమాన్ని ఐఐటీ హైదరాబాద్‌లోని ఈసెల్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు జీహెచ్ఎంసీ నిర్వహిస్తుంది. రవాణా, భోజనం, భద్రత, మార్గదర్శక సహాయం వంటి అన్ని ఏర్పాట్లు ప్రత్యేకంగా చేపట్టి, ప్రతి పిల్లవాడికి ఆత్మవిశ్వాసం కలిగేలా, విలువైన అతిథులుగా భావించేలా చర్యలు తీసుకుంటున్నారు.ఈ కార్యక్రమం నగర శుభ్రత కేవలం వీధులు శుభ్రంగా ఉండడమే కాకుండా, విద్య, ఆశ, సామాజిక ఎదుగుదలకు అడ్డంకులు తొలగించడమే నిజమైన స్వచ్ఛత అనే సందేశాన్ని బలంగా తెలియజేస్తోంది. హృదయాన్ని హత్తుకునే ఈ కార్యక్రమం ద్వారా జిహెచ్ఎంసీ కేవలం శుభ్రమైన నగరాన్ని మాత్రమే కాదు . ప్రతి చిన్నారికి ప్రకాశవంతమైన భవిష్యత్తును నిర్మిస్తోంది.

"హైదరాబాద్‌కు పారిశుద్ధ్య కార్మికులే వెన్నెముక. ఈ కార్యక్రమం ద్వారా వారి పిల్లలకు వారి భవిష్యత్తు కూడా ఎవరి కంటే తక్కువ కాదని చెప్పాలనుకుంటున్నాం. ఈ ఎక్స్‌పోజర్ విజిట్ చిన్నదైనప్పటికీ, వారు తమపై నమ్మకం పెంచుకుని, పరిమితులు లేకుండా కలలు కనేందుకు దోహదపడే కీలక అడుగు."

- ఆర్.వి. కర్ణన్ ,కమిషనర్

# యూ టి డబ్ల్యూ ఎస్ మెడికల్ సెంటర్, డల్లాస్‌కు చెందిన ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డా. శ్రీనివాస్ బొల్లినేని ని నిమ్స్ సందర్శన



**పంజాగుట్ట, జనవరి 30,(సిటీ టైమ్స్):**

యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ సౌత్‌వెస్టర్న్ మెడికల్ సెంటర్ (యూ టి ఎస్ డబ్ల్యూ ఎంసి), డల్లాస్, టెక్సాస్‌కు చెందిన ప్రముఖ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డా. శ్రీనివాస్ బొల్లినేని ఈ రోజు నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ను సందర్శించారు.ఈ సందర్భంగా డా. బొల్లినేని గారు ఊపిరితిత్తుల మార్పిడి (లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్) రోగుల శస్త్రచికిత్స ముందు మరియు తర్వాత నిర్వహణపై నిపుణుల మార్గదర్శకత్వాన్ని అందించారు. ముఖ్యంగా శస్త్రచికిత్సకు ముందు సమగ్ర పరీక్షలు, శస్త్రచికిత్స అనంతరం జాగ్రత్తపూర్వక సంరక్షణ, మరియు దీర్ఘకాలిక ఆరోగ్య ఫలితాల ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్శనలో భాగంగా నిమ్స్‌లోని కార్డియోవాస్క్యులర్ మరియు థొరాసిక్ సర్జరీ (సీవీటీస్) విభాగం డా.అమరేశ్వర్ రావ్, డా.గోపాల్, పల్మనాలజీ విభాగం , ఫిజియోథెరపీ బృందం వైద్యులు డా.రాకేష్,డా. సునీత్ ల గారితో అకాడెమిక్ చర్చలు నిర్వహించారు. ఈ చర్చల్లో బహుశాఖల సమన్వయ విధానం (మల్టీడిసిప్లినరీ అప్రోచ్) ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముఖ్యంగా ట్రాన్స్‌ప్లాంటేషన్ ముందు శరీర సిద్ధత (ప్రిహాబిలిటేషన్), శస్త్రచికిత్స తర్వాత త్వరిత మొబిలైజేషన్, మరియు ఊపిరితిత్తుల పునరావాసంలో ఫిజియోథెరపీ కీలక పాత్రను హైలైట్ చేశారు.ఈ సందర్శన ద్వారా నిమ్స్ మరియు యూ టిఎస్ డబ్ల్యూ మెడికల్ సెంటర్ మధ్య కొనసాగుతున్న అకాడెమిక్ మరియు క్లినికల్ సహకారం మరింత బలపడింది. ఆధునిక, రోగి కేంద్రిత మరియు సాక్ష్యాధారిత లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ చికిత్స అందించాలనే నిమ్స్ నిబద్ధతను ఇది మరోసారి ధృవీకరించింది.

## పొలం తగాదా లో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడి

### పలువురికి గాయాలు

### వనపర్తి ఏరియా ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి క్రైమ్ సిటీ టైమ్స్ జనవరి 30**

పొలం తగాదాల్లో చోటు చేసుకున్న గొడవ కారణంగా తీవ్రంగా గాయపడి వనపర్తి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఖిల్లా ఘణపురం మండలం మల్కుమియన్ పల్లి గ్రామానికి చెందిన బాధితులను శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు వెంకటం పల్లి, మల్కుమియన్ పల్లె గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల్లో చోటు చేసుకున్న పొలం తగాదా ఒకరిపై ఒకరు దాడి చేసుకునేందుకు దారి తీసింది ఈ క్రమంలో వెంకటాంపల్లికి గ్రామానికి చెందిన పలువురు రైతులు మల్కుమియన్ పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, మేఘారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సత్తిరెడ్డి, ఎల్లారెడ్డిల పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు యపడిన వీరు వనపర్తి జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిని శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే పరామర్శించారు కార్యక్రమంలో వసురం తండా నాయకులు రవి నాయక్, గోపాల్ రెడ్డి, మన్యపు రెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## మున్సిపల్ ఎన్నికల విధుల్లో పాల్గొని సిబ్బందికి సామాగ్రి డిస్ట్రిబ్యూషన్. ఓట్ల కౌంటింగ్ కు పక్కాగా ఏర్పాట్లు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి.., ఆత్మకూరు. అమరచింత మునిసిపాలిటీలో పర్యటించిన కలెక్టర్...





**వనపర్తి బ్యూరో సిటి టైమ్స్ జనవరి 30**

మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, ఓట్ల కౌంటింగ్ కోసం పక్కా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఆత్మకూరు, అమరచింత లోని మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల కేంద్రాల్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులు పబ్లిష్ చేసిన ఎన్నికల నోటీస్ ఫామ్ 1 పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు నేడు చివరి రోజు అని ఇంక నామినేషన్ వేయాల్సిన వారు ఉంటే ఐదు గంటల లోపు వచ్చి వేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నామినేషన్ల స్వీకరణలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, స్వీకరించిన నామినేషన్లను ఎప్పటికప్పుడు 'టిపోల్' (TPoll) వెబ్ సైట్ లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని సూచించారు. హెల్ప్ డెస్క్ లో నామినేషన్లు వేయడానికి వచ్చేవారికి కావాల్సిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఓటర్ జాబితాను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు.

**కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ పరిశీలన**...... ఆత్మకూరు పురపాలికకు సంబంధించి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, అమరచింత పురపాలికకు సంబంధించి అమరచింత ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామగ్రి పంపిణీ, సేకరణ, మరియు ఓట్ల లెక్కింపు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కొరకు ఫిబ్రవరి 9వ తేదీ సాయంత్రంలోగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. రూట్ల వారీగా టెంట్లు వేసి వార్డుకో టేబుల్ చొప్పున ఏర్పాట్లు చేయాలని సూచించారు. విశాల ప్రదేశంలో సులువుగా అర్థమయ్యేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పటిష్టమైన బారికేడ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌ను స్వయంగా పరిశీలించి, భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, డీఎస్పీ వెంకటేశ్వర్లు మరియు ఇతర రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు

# "ప్రిన్సిపల్ "సెక్రెటరీ రఘునందన్ ను కలిసిన "ముజాహిద్"

## వాణిజ్య పన్నులశాఖలో.....పదోన్నతులకు శ్రీకారం చుట్టండి!

**హుజురాబాద్ జనవరి 31**
**సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**

తెలంగాణ వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్ వరకు... అలాగే ఏసిటిఓ... డిసిటిఓ నుండి సిపిఓ వరకు ఇప్పటికే ఇవ్వవలసిన ప్రమోషన్లు నెలలు... సంవత్సరాలు నడుస్తున్నప్పటికీ ఇవ్వడంలేదని.. ఈ విషయంలో మొత్తం సమాచారాన్ని తెప్పించుకొని ఉన్నతాధికారులతో చర్చించడం మీదట ఇప్పటికైనా తక్షణమే ప్రమోషన్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టాలని కోరుతూ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం రఘునందన్ రావుకు ఒక వినతి పత్రాన్ని లిఖితపూర్వకంగా అందజేయడం జరిగిందని తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాని గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వెల్లడించారు. ఎక్సైజ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు శుక్రవారం వరంగల్ పర్యటనకు మొదటిసారి విచ్చేసిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువలతో సన్మానించి పుష్పగుచ్చాలను అందించడం జరిగిందని ముజాహిద్ తెలిపారు. వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు జీ ప్రభాకర్... ప్రవీణ్.. గోపికృష్ణ.. మహమ్మద్ ముజీబ్ హుసేన్... శర్మ.. శ్రీనివాస్.. శ్రీకాంత్.. మహమ్మద్ హబీబ్.. రమేష్.. జమీల్.. చంద్రశేఖర్.. శ్రీనివాస్.. తదితరులతో వెంటరాగా.. రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ కలిసి తమ శాఖలో పేరుకుపోయిన సమస్యల గురించి... వెడ్డింగ్ లో ఉన్న ప్రమోషన్ల గురించి సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతూ రఘునందన్ రావుకు లిఖితపూర్వకంగా ఒక వినతి పత్రాన్ని సమర్పించినట్లు ముజాహిద్ హుస్సేన్ శుక్రవారం సాయంత్రం తెలిపారు. రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాలుగా ఒకే ప్రాంతంలో సీనియర్ అసిస్టెంట్ లుగా పనిచేస్తున్న వారందరిని తక్షణమే బదిలీ చేయాలని... అదేవిధంగా జనరల్ బదిలీలు కూడా చేయాలని.. రాష్ట్రవ్యాప్తంగా వాణిజ్య పరుల శాఖలు ఏ సిటీవోలుగా ప్రస్తుతం పని చేయుచున్న 537 మంది ఉద్యోగులకు తక్షణమే గెజిటెడ్ హోదా కల్పిస్తూ అధికారికంగా జీవో జారీ చేయాలని కోరుతూ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావుకు ఈరోజు లిఖితపూర్వకంగా సమర్పించిన వినతిపత్రంలో కోరినట్లు ముజాహిద్ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా వాణిజ్య పనీర్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగ సోదరులందరూ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రావలసిన నిధులను సమకూర్చడం కోసం సైనికుల మాదిరిగా పనిచేయాలని.. మన సమస్యల గురించి.. మన హక్కుల గురించి పోరాటం చేసే వరకే పరిమితం కాకుండా.. బాధ్యత గల ఉద్యోగులుగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అప్పగించిన బాధ్యతలను నెరవేర్చడం కూడా తమ కర్తవ్యమని ప్రతి ఉద్యోగి గుర్తుపెట్టుకోవాలని ఈ సందర్భంగా ముజాహిద్ సహచర రాష్ట్ర ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి డివిజన్ లో ప్రభుత్వం విధించిన టార్గెట్ కంటే ఎక్కువ రెవెన్యూ తీసుకురావడానికి ప్రతి ఉద్యోగి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని



ఆయన కోరారు. రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి వాణిజ్య పనుల శాఖపై రఘునందన్ రావు ప్రత్యేక దృష్టి సారించి దీర్ఘకాలికంగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తున్నారని... ఉద్యోగుల సమస్యల గురించి అడిగి తెలుసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని.. తన వద్దకు వచ్చే సంఘ నాయకులకు.. ఉద్యోగులకు సమయం కేటాయించి స్వయంగా వారి సమస్యలను వింటుండడం శుభ పరిణామమనీ ముజాహిద్ హర్షంవ్యక్తం చేశారు. వరంగల్ డివిజన్ వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ తాళ్లపల్లి శ్రీనివాస్ తో పాటు అనేకమంది అధికారులు.. సంఘ నాయకులు రఘునందన్ రావును కలిసిన వారిలో ఉన్నారని ముజాహిద్ వెల్లడించారు.

# 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నక్క రాజు యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి:ఎమ్మెల్యే తూడి మేఘూరెడ్డి రెడ్డి





**ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 మంది 12వ వార్డు రాజనగరం బి ఆర్ ఎస్ నాయకులు**

**వనపర్తి బ్యూరో**
**సిటి టైమ్స్ జనవరి 30**

12వ వార్డు రాజనగరం, వద్దే వాడకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నంది హిల్స్ ఎమ్మెల్యే కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు 12వ వార్డు రాజనగరం వద్దేవాడకు చెందిన 50 మంది BRS నాయకులు, కార్యకర్తలు, మహిళలు రాజనగరంకు చెందిన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలను కపి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు నేడు కాంగ్రెస్ పార్టీ హయాంలో రాజానగరం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన, సంక్షేమ పథకాలను ఆకర్షించి నేడు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు BRS నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నక్క రాణి భర్త నక్కరాజు ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించారు కార్యక్రమంలో 12వ వార్డు రాజనగరం కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# నామినేషన్ల స్క్రూటినీ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి





**స్క్రూటినీ సందర్భంగా తిరస్కరణకు గురైన నామినేషన్ అభ్యర్థులు ఫిబ్రవరి 1వ తేదీన ఆర్డీఓకు అప్పీల్ చేసుకోవచ్చు....**

**జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో సిటి టైమ్స్ జనవరి 30**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం సాయంత్రంతో ముగియగా శనివారం స్క్రూటినీ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళికలు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ నుండి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. స్క్రూటినీ సందర్భంగా ఎలాంటి విషయాలను పరిశీలించాలి, గదిలోకి ఎంతమందిని అనుమతించాలి అనే విషయాలను వివరించారు. స్క్రూటినీ సందర్భంగా తిరస్కరణకు గురైన అభ్యర్థులు ఫిబ్రవరి ఒకటవ తేదీన ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవాల్సి ఉంటుందని తెలియచేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లు, ప్రత్యేక అధికారులు టెలికాన్ఫరెన్స్ లో ఉన్నారు.

# ఇలా పరీక్ష పూర్తి..అవిగో మార్కులు!

సిటీటైమ్స్ , హైదరాబాద్: ఎప్‌సెట్, పీజీఈసెట్ అంటే రాష్ట్రంలోని లక్షలమంది విద్యార్థుల జీవితాల్లో కీలకమైన పరీక్షలు. దరఖాస్తు చేసుకుంది మొదలు ఫలితాలు వచ్చేవరకు రోజులు, నెలలు ఉత్కంఠగా ఎదురు చూస్తుంటారు. కానీ ఇకపై ఆ పరిస్థితి ఉండదు. ఈ ఏడాది నుంచి పలు విప్లవాత్మక మార్పులు ప్రవేశపెట్టనుండటంతో పరీక్ష పూర్తవగానే విద్యార్థులు అప్పటికప్పుడే ఎన్ని మార్కులు వచ్చాయో తెలుసుకోవచ్చు. ఎంత ర్యాంకు వస్తుందో అంచనాకు రావొచ్చు. ఈ ఏడాది నుంచే ఈ విధానం అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. జేఎన్టీయూహెచ్‌లో శుక్రవారం జరిగిన ఉమ్మడి ప్రవేశ పరీక్షల (సెట్) కమిటీ సమావేశాల్లో చర్చించి పలు వినూత్న సంస్కరణల అమలుకు ఆమోదం తెలిపారు. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ)గా పిలిచే ఆన్‌లైన్ పరీక్ష సమయం ముగియగానే విద్యార్థి ఏమీ చేయకుండానే కంప్యూటర్ ఆగిపోతుంది. తెరపై పరీక్ష ప్రశ్నాపత్రం కనిపించదు. సబ్జెక్టుల వారీగా ఎన్ని ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించారు.. ప్రాథమిక కీ ఆధారంగా మొత్తం ఎన్ని మార్కులు వచ్చాయో.. కంప్యూటర్ స్క్రీన్‌పై కనిపిస్తాయి. తుది ర్యాంకు మాత్రం చివరి కీతోపాటు పలు విడతలుగా ఆన్‌లైన్ పరీక్షలు జరుగుతున్నందున నార్మలైజేషన్ విధానాన్ని అమలు చేసి వెల్లడిస్తారు.

## అదే రోజునే 'వారణాసి'




మహేశ్‌బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'వారణాసి' విడుదల అధికారికంగా ఖరారైంది. కొన్ని రోజులుగా ప్రచారంలో ఉన్నట్టుగానే వచ్చే ఏడాది ఏప్రిల్ 7న చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు శుక్రవారం చిత్రబృందం ఓ ప్రత్యేకమైన పోస్టర్‌తో ప్రకటించింది. ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ కొనసాగుతోంది. కథానాయిక ప్రియాంక చోప్రా సహా పలువురు నటీనటులు ఇందులో పాల్గొంటున్నారు. 'ఆర్ఆర్ఆర్' తర్వాత రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి. ఐమాక్స్ ఫార్మేట్‌లో, అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ చిత్రం రూపుదిద్దుకొంటోంది. ఓ సాహసికుడి ప్రపంచ యాత్ర, పురాణాలు, కాలప్రయాణంతో ముడిపడిన కథ ఇది.

# అలా పిలిస్తే నాకేం ఇబ్బంది లేదు!

దక్షిణాది ప్రేక్షకులు తనపై చూపించిన ప్రేమ వెలకట్టలేనిదని అంటోంది నటి శ్రియా శరణ్. 'సంతోషం', 'నువ్వే నువ్వే', 'ఎలా చెప్పను' లాంటి ఎన్నో ప్రేమకథా చిత్రాలతో అభిమానుల్ని ఆకట్టుకున్న కథానాయికీమె. ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా కథల్ని ఎంచుకుంటోన్న ఈమె.. ఇటీవలే 'స్పేస్ జెన్: చంద్రయాన్' అనే సిరీస్‌తో ఓటీటీ వేదికగా సందడి చేసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రియ తన కెరీర్ ప్రారంభం రోజుల్ని గుర్తుచేసుకుంది.

"బాల్యమంతా హరిద్వార్‌లోనే గడిచింది. ఆ తర్వాత కథక్ నేర్చుకోవడం కోసం ఢిల్లీకి వెళ్లి.. 17ఏళ్ల వయసులోనే నటించడం మొదలు పెట్టాను. అదే నా జీవితంలో మొదటి పెద్ద మలుపు. ఎందుకంటే మా నాన్న ఇంజనీర్, అమ్మ టీచర్. అలాంటి కుటుంబం నుంచి వచ్చి నేను నటిని అవుతానంటే అందరూ ఆశ్చర్యపోయారు. తర్వాత సినిమా సెట్‌లకు వెళ్లడం, కొత్త భాషలు నేర్చుకోవడం ఇవన్నీ నన్ను భవిష్యత్ జీవితానికి సిద్ధం చేశాయ"ని అంది. 'సౌత్ స్టార్' అని తనని అభిమానులు పిలవడం గురించి మాట్లాడుతూ "నన్ను అలా పిలవడం వల్ల నాకెప్పుడూ ఇబ్బందిగా అనిపించలేదు. దక్షిణాది అభిమానుల ప్రేమకు కృతజ్ఞతలు" అని చెప్పుకొచ్చింది శ్రియ.



## 'యంగ్ టైగర్' ట్యాగ్ ఎవరూ వాడొద్దు..

# ఎన్టీఆర్‌కు కోర్టు రక్షణ



**జూనియర్ ఎన్టీఆర్ హక్కులకు రక్షణగా ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులు**

ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్‌కు సంబంధించిన ప్రైవసీ హక్కులను కాపాడాతూ ఢిల్లీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. తన ప్రమేయం లేకుండా సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు తన హక్కులకు భంగం కలిగేలా వ్యవహరిస్తున్నారని ఎన్టీఆర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ అంశంలో తారక్‌కు అనుకూలంగా కోర్టు తీర్పు చెప్పింది. తన అనుమతి లేకుండా ఎన్టీఆర్ పేరుతో పాటు ఆయన ఫోటోలను వాణిజ్య ప్రయోజనాల కోసం వాడుకోవడం నేరమని కోర్టు తెలిపింది. దీనివల్ల ఆయన హక్కులకు భంగం కలుగుతోందని కోర్టు అభిప్రాయపడింది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని, హైకోర్టు ఆయన వ్యక్తిత్వ హక్కులకు రక్షణ కల్పించిందిఅనే నిక్ నేమ్‌స్‌ను ఎవరూ ఉపయోగించరాదని కోర్టు సూచించింది. వాణిజ్యపరంగా ఆయన అనుమతి లేకుండా ఎవరైనా ఈ పేర్లను ఉపయోగించి ఉంటే చట్ట ప్రకారం తొలగించాలని కోర్టు ఆదేశించింది.దేశంలో జూనియర్ ఎన్టీఆర్ అందరికీ సుపరిచిత నటుడని కోర్టు తెలిపింది. భారతదేశంలో ఎంతో ఉన్నత హోదాను కలిగి ఉన్నారని గుర్తు చేసింది. తన విజయవంతమైన కెరీర్‌లో అపారమైన ఖ్యాతిని పొందారని స్పష్టంగా గుర్తించింది. దీంతో ఆయన ప్రైవసీ హక్కులను రక్షించకపోతే ఆయనకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని చాలా స్పష్టంగా కోర్టు పేర్కొంది.ఆన్‌లైన్ సంస్థలతోపాటు జాన్ డో లాంటి వ్యక్తులను (ఊరూపేరూ లేకుండా సెలబ్రిటీల పేర్లను దుర్వినియోగం చేసేవారు) ఆయన పేరు, చిత్రాలను వాడకుండా నిషేధించింది. ఎన్టీఆర్ ఫోటోలను మార్ఫింగ్ చేసినా.. ఆయన పేరును దుర్వినియోగం చేసినా నేరం కిందకు వస్తుందని కోర్టు హెచ్చరించింది.

## 'జన నాయగన్'ను ఇబ్బంది పెడుతున్న సీన్లు ఏంటి.. కాశ్మీర్ ఫైల్స్‌కు సెన్సార్ ఎలా?

జన నాయగన్ చిత్రం ఇప్పుడు మరింత వివాదాంశంగా మారుతోంది. నటుడు విజయ్ కథానాయకుడిగా నటించిన ఈ మూవీని హెచ్.వినోద్ దర్శకత్వంలో కేవీఎన్ సంస్థ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించింది. సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అయితే సెన్సార్ సమస్యలు తలెత్తడంతో సెన్సార్‌బోర్డు, కోర్టుల్లో ఈ చిత్రం నానుతోంది. చిత్రంలో పలు వివాదాస్పద సన్నివేశాలు చోటు చేసుకోవడంతో చిత్రాన్ని రివైజింగ్ కమిటీకి పంపినట్లు సెన్సార్‌బోర్డు అధికారులు పేర్కొన్నారు. దీంతో చిత్ర నిర్మాత మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసును విచారించిన హైకోర్టు సింగిల్ బెంచ్ న్యాయమూర్తి ఆషా.. జననాయగన్ చిత్రానికి వెంటనే సర్టిఫికెట్ అందించాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఆ ఉత్తర్వులను వ్యతికేకిస్తూ సెన్సార్‌బోర్డు అధికారులు మద్రాసు హైకోర్టులో రిట్ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో ఉండగానే చిత్ర నిర్మాత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కాగా ఈ కేసును విచారించడంలో తమకు ఆసక్తిలేదని, మద్రాసు హైకోర్టులోనే తేల్చుకోవలసిందిగా సుప్రీంకోర్టు ఆదేశించింది.

జన నాయగన్‌లో ఉన్న అభ్యంతరాలు ఇవే

జన నాయగన్ చిత్ర వ్యవహారంలో మద్రాసు హైకోర్టు ఆసక్తికరమైన ఆదేశాలను జారీ చేసింది. జన నాయగన్ చిత్రంలో మత విభేదాలకు ఆస్కారం కలిగించే సన్నివేశాలు చోటు చేసుకున్నాయని, కొన్ని విదేశీ శక్తులు మన దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్ర చేసినట్లు చిత్రీకరించిన సన్నివేశాలను అంగీకరించబోమని సెన్సార్ బోర్డు సభ్యులు తెలిపారు. అందుకే 9 మంది సభ్యుల రివైజింగ్ కమిటీకి పంపాలని నిర్ణయించారు. భద్రతా దళాలకు సంబంధించిన చాలా సీన్లు ఉండడం ఒక కారణమైతే.. మొదట ఈ సినిమాను చూసిన కమిటీలో నిపుణులు లేకపోవడం వల్ల మరో సమస్యకు దారి తీసింది.

దీంతో మరోసారి రివైజింగ్‌కు పంపేందుకు సెన్సార్ నిర్ణయం తీసుకుంది. రివైజింగ్ కమిటీ తర్వాత సెన్సార్ వస్తుందని ప్రకటించారు. కానీ, ఇక్కడే ఆలస్యం జరుగుతుంది. చిత్ర నిర్మాతలకు సరైన తేదీ వారు చెప్పకపోవడంతో సినిమా ఎప్పుడు విడుదల కానుందో ఎవరికీ సరైన క్లారిటీ లేదు. సెన్సార్ బోర్డు అధికారులు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ విచారణలో ఉండగానే చిత్ర నిర్మాతలు ఎలాంటి వివరణ ఇవ్వకుండా సెన్సార్ సర్టిఫికెట్‌ను కోరడం సముచితం కాదని మద్రాస్ కోర్టు సూచించింది.

సెన్సార్ బోర్డే అవసరం లేదు

నటుడు మన్సూర్ అలీఖాన్ సెన్సార్ బోర్డుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈయన చెన్నైలో జరిగిన ఒక సినిమా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్ నటించిన జననాయగన్ చిత్రానికి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. సెన్సార్ బోర్డు వివక్షత ధోరణికి పాల్పడుతోందని విమర్శించారు. కాశ్మీర్ ఫైల్స్, కేరళా స్టోరీ వంటి వివాదాస్పద చిత్రాలకు సర్టిఫికెట్ ఇచ్చిన సెన్సార్‌బోర్డు జననాయగన్ చిత్రానికి ఇవ్వడానికి ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ విషయంలో సెన్సార్ బోర్డే అవసరం లేదని అన్నారు. సెన్సార్ బోర్డు కేంద్ర ప్రభుత్వం ఆదీనంలో కాకుండా,సినిమాకు చెందిన మధ్యవర్తులతో కూడిన కమిటీగా ఉండాలన్నారు.






## ఆ అందమైన జ్ఞాపకాల్ని గుర్తు చేసే చిత్రం

'టూరిస్ట్ ఫ్యామిలీ' సినిమాతో దర్శకుడిగా అందర్నీ మెప్పించారు అభిషన్ జీవింత్. ఇప్పుడాయన్ని హీరోగా పరిచయం చేస్తూ మదన్ తెరకెక్కించిన చిత్రం 'విత్ లవ్'. అనస్వర రాజన్ కథానాయిక. సౌందర్య రజనీకాంత్, మగేశ్ రాజ్ సమర్పిస్తున్నారు. ఈ సినిమా ఏషియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ద్వారా ఫిబ్రవరి 6న తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే నటుడు, నిర్మాత రానా దగ్గుబాటి శుక్రవారం హైదరాబాద్‌లో ట్రైలర్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "తొలిసారి ఈ టీజర్ చూసినప్పుడు చాలా ఆనందంగా అనిపించింది. ఓ జంట మనసులోనే దాగి ఉండిపోయిన ప్రేమకథతో తెరకెక్కింది. తప్పకుండా అందరికీ కనెక్ట్ అవుతుంది" అన్నారు. "నా 'టూరిస్ట్ ఫ్యామిలీ' చిత్రాన్ని గొప్పగా ఆదరించిన తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఇప్పుడు నేను హీరోగా నటించిన ఈ సినిమాని అలాగే ఆదరిస్తారని నమ్ముతున్నా. ఇది మంచి ప్రేమకథతో రూపొందిన చిత్రం. మనందరి జీవితాల్లోని అందమైన జ్ఞాపకాల్ని తిరిగి గుర్తు చేసేలా ఉంటుంది" అన్నారు.


నిర్మాత సౌందర్య రజనీకాంత్ మాట్లాడుతూ.. "అభిషన్‌ని మేము హీరోగా పరిచయం చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. బయటకు చెప్పలేక.. మనసుల్లోనే దాగుండిపోయిన ప్రేమకథతో రూపొందింది. ఇది చాలా వినూత్నంగా ఉంటుంది. దీంట్లోని స్కూల్ లైఫ్ ఎపిసోడ్స్ అందరికీ బాగా కనెక్ట్ అవుతాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో మగేశ్, అనస్వర తదితరులు పాల్గొన్నారు.

చర్చల దశలో రజనీ - కమల్ సినిమా..

రజనీకాంత్ - కమల్‌హాసన్ కథానాయకులుగా త్వరలో ఓ సినిమా రానుందని.. దానికి నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తారని నెట్టింట వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై సౌందర్య రజనీకాంత్ 'విత్ లవ్' వేడుకలో స్పందించారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌పై చర్చలు జరుగుతున్నాయని.. దానిపైన నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటిస్తేనే బాగుంటుందని సౌందర్య చెప్పారు.

# జులైలో 'విశ్వంభర'

'మన శంకరవరప్రసాద్‌గారు' విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు కథానాయకుడు చిరంజీవి. దీంతో ఇప్పుడాయన నుంచి రానున్న తదుపరి సినిమా 'విశ్వంభర'పై ప్రేక్షకుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. వశిష్ఠ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలు. గతేడాదే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సోషియో ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్ వీఎఫ్ఎక్స్ పనుల వల్ల ఆలస్యమైంది. కాగా, ఇప్పడీ పనులన్నీ ఓ కొలిక్కి వస్తుండటంతో జులై తొలివారంలో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ విషయంపై చిరు కూడా ఇటీవల జరిగిన విలేకర్ల భేటీలో స్పందించారు. ఇది జులై 9న తెరపైకి వచ్చే అవకాశముందని.. దీనికి సంబంధించిన వీఎఫ్ఎక్స్‌ని తానింకా చూడలేదని తెలియజేశారు. మరి ఇది చిరంజీవి చెప్పిన తేదీ నాటికి అన్ని పనుల్ని పూర్తి చేసుకుని తెరపైకి వస్తుందా? లేదా? చూడాలి.



## క్లాసూ... మాసూ



ఒకవైపు 'పెద్ది' సినిమా చిత్రీకరణలో పాల్గొంటూనే... మరోవైపు కొత్త సినిమా కథకు సంబంధించిన పనులపై దృష్టి పెడుతున్నారు రామ్‌చరణ్. 'పెద్ది' తర్వాత ఆయన సుకుమార్ దర్శకత్వంలో సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ఆ సినిమా కోసం సుకుమార్ ఎప్పట్నుంచో కథని సిద్ధం చేస్తున్నారు. ఆయన తరహా ఓ క్లాస్ కథతోపాటు... అందుకు పూర్తి భిన్నంగా ఒక మాస్ కథనీ సిద్ధం చేసినట్టు సమాచారం. 'రంగస్థలం'లో రామ్‌చరణ్‌ని మాస్ పాత్రలోనే చూపించారు సుకుమార్. మరోసారి అలాంటి విభిన్నమైన పాత్రలోనే రామ్‌చరణ్‌ని చూపించాలని సుకుమార్ భావిస్తున్నట్టు సమాచారం. రామ్‌చరణ్ కూడా మాస్ కథకే పచ్చజెండా ఊపారని సమాచారం. అందులో లుక్ కూడా గత సినిమాలకు భిన్నంగా ఉంటుందని తెలుస్తోంది. ఈ ఏడాది వేసవిలోనే ఈ సినిమా చిత్రీకరణని ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. 'పుష్ప' చిత్రాల తర్వాత సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో 'పెద్ది' చిత్రీకరణ సాగుతోంది. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన ఓ సెట్‌లో పాటని చిత్రీకరిస్తున్నారు.

# హుస్నాబాద్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసిన బీజేపీ



హైదరాబాద్ /హుస్నాబాద్, జనవరి30< రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల సందడి ముమ్మరమవుతున్న నేపథ్యంలో, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అన్ని మున్సిపాలిటీలకు ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. ఈ క్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ మున్సిపాలిటీకి బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, బీజేపీ మహిళా మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తిని ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. తన నియామకం అనంతరం, గీతా మూర్తి నెరెడ్‌మెట్ నుండి వచ్చిన బీజేపీ మిత్రులు మరియు పార్టీ కార్యకర్తలతో కలిసి హుస్నాబాద్‌ను సందర్శించారు. ఆమె వెంట సుధాకర్, రాజిరెడ్డి, మల్లికార్జున, మీనాక్షి గిరిధారి, నాగరాజు, శ్రీనివాస్ ఉన్నారు. హుస్నాబాద్ చేరుకున్న తర్వాత, ఆమె రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి స్థానిక పార్టీ నాయకులతో విస్తృతంగా చర్చలు జరిపారు.ముఖ్య అతిథిగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, హుస్నాబాద్ మున్సిపాలిటీలోని 20 వార్డు కౌన్సిలర్ స్థానాలకు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని గీతా మూర్తి తెలిపారు. పార్టీ దరఖాస్తులను పద్ధతి ప్రకారం పరిశీలిస్తోందని, స్థానిక నాయకులతో సంప్రదించిన తర్వాత అభ్యర్థులను ఖరారు చేసి, వారికి బిఫారాలు అందజేస్తామని ఆమె చెప్పారు. అదే రోజు మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు సిట్ నోటీసులు జారీ చేయడంపై ప్రస్తావిస్తూ, ముఖ్యమంత్రిగా పనిచేసినప్పటికీ ఆయనపై తీవ్రమైన ఆరోపణలు ఎదురవుతున్నందున ప్రజలు ఇకపై కేసీఆర్‌ను, ఆయన పార్టీని విశ్వసించడం లేదని ఆమె అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. తెలంగాణకు నిధులు తెస్తున్నానని చెబుతున్న ఆయన, దావోస్‌కు వెళ్లి రాష్ట్రంలో కనిపించడం లేదని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే, ప్రజలు త్వరలోనే కాంగ్రెస్ పార్టీని కూడా మర్చిపోతారని ఆమె హెచ్చరించారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్‌కు సీఎస్ఆర్ నిధులతో అనేక అభివృద్ధి పనులను మంజూరు చేయించారని, ఆయన ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని గీతా మూర్తి హైలైట్ చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇచ్చి, పార్టీ విజయాన్ని ఖాయం చేయాలని ఆమె హుస్నాబాద్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు శంకర్ బాబు, సీనియర్ నాయకులు రామ్ గోపాల్, ఎన్నికల ఇన్‌ఛార్జ్ కోరపాటి విజయ్ కుమార్ మరియు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తొర్రురు మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలే



మహబూబాబాద్ జిల్లా (తొర్రూర్ )సిటీ టైమ్స్ 31: హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వెయ్యలే.. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ..తొర్రూర్ పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మున్సిపల్ ఎన్నికలను ఉద్దేశించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.. ఈ సమావేశంలో శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. తొర్రూర్ మున్సిపాలిటీలో ఉన్న 16 వార్డులలో ప్రతి ఒక్క వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాల్సిందే. ఈ ఎన్నికలు మన పార్టీకి అత్యంత కీలకమైనవని, ప్రజల నమ్మకాన్ని మరింత బలపరచుకునే అవకాశం ఇదే అని అన్నారు.. కొత్త నాయకులు, పాత నాయకులు అనే తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు పూర్తి బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఇంటింటి ప్రచారం, బూత్ స్థాయి సమన్వయం, ప్రజా సమస్యలపై అవగాహన కల్పించడం ద్వారా పార్టీ బలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, హామీల అమలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలి అని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులపై కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన దృష్టి ఉందని చెప్పారు.. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలు పార్టీ భవిష్యత్తును నిర్ణయించే కీలకమైనవని, ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలంటే కార్యకర్తల కృషి, ఐక్యత అత్యంత అవసరమని అన్నారు. పార్టీ సిద్ధాంతాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా అనుకూల నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల

# మినీ మేడారంగా వీణవంక సమ్మక్క జాతరను తీర్చిదిద్దుతా



హుజురాబాద్ జనవరి 31 సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి ; హుజురాబాద్ నియోజకవర్గంలోని విడవక మండలం కేంద్రంలో 1976 నుండి తమ కుటుంబం అప్రతిహతంగా సొంత భూమిలో... సొంత ఖర్చులతో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరను భవిష్యత్తులో మినీ మేడారంగా తీర్చిదిద్దడానికి త్వరలో ప్రణాళికలను సిద్ధం చేయడానికి ఆలోచనలు చేస్తున్నామని... ఈ విషయంలో తన సన్నిహితులతో.. బంధువులతో... వీణవంక మండలం పరిధిలోని ముఖ్యమైన పెద్దలతో సంప్రదింపులు జరిపి రానున్న రోజులలో భక్తజనుల తాకిడికి తగిన రీతిలో శాశ్వత ఏర్పాట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నట్లు ఈ మండల కేంద్ర ముద్దుబిడ్డ.. యూటీవీ అధినేత పాడి ఉదయం రెడ్డి శుక్రవారం సాయంత్రం వీణవంకలో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. తన ముత్తాత... తండ్రి కాలం నుండి అప్రతిహతంగా వీణవంక మండల కేంద్రంలో సమ్మక్క సారలమ్మ జాతర వైభవంగా జరుగుతూనే ఉన్నదని గుర్తు చేశారు. 1976లో ప్రారంభమైన ఈ జాతర పరంపర నేటికీ సరిగా 50 ఏళ్ల ప్రస్తానానికి చేరుకుందని... 50 ఏళ్లలో ఈ పర్యాయం జరిగే సమ్మక్క సారలమ్మ జాతర 25వ జాతరగా తన ప్రత్యేకతను చాటుకుంటున్నదని ఉదయ్ పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒక పర్యాయం జాతర జరుగుతున్నందున... ఆ రకంగా చూస్తే ప్రస్తుతం జరిగే జాతర 25వ దిగా పరిగణలోకి తీసుకోవాలని ఆయన కోరారు. ఈసారి జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ముందుగానే నిర్ణయం తీసుకోవడం జరిగిందని... ఈ కారణంగానే అమెరికాలో ఉన్నటువంటి తమ బంధువులందరూ జాతరలో పాల్గొని మొక్కులు సమర్పించుకోవడం కోసం ప్రత్యేకంగా వీణవంకకు రావడం జరిగిందని ఉదయనందన్ విలేకరులకు తెలిపారు. మొత్తం కుటుంబ సభ్యులందరం పిల్లాపాపలతో ప్రప్రతమంగా పిల్లాపాపలతో సమ్మక్క సారలమ్మ గద్దెలకు వెళ్లి మొక్కలు సమర్పించుకోవడం జీవితంలో మరిచిపోలేని అనుభూతిని మిగిల్చిందని ఆయన వ్యాఖ్యానించారు. మండల కేంద్రంలో గల తమ సొంత భూమిని సమ్మక్క సారలమ్మ జాతర కోసం 1970 వ దశకంలోనే కేటాయించడం జరిగిందని... 2022లో అప్పటి ఎమ్మెల్సీగా ఉన్నటువంటి కౌశిక్ రెడ్డి చర్యల కారణంగా తాము హైకోర్టుకు వెళ్లి పిటిషన్ దాఖలు చేశామని... ఈ విషయంలో అట్టి భూమి తమకే చెందుతుందని పేర్కొంటూ హైకోర్టు తీర్పును ఇవ్వడం జరిగిందని.. ప్రస్తుతం తమ వద్ద హైకోర్టు కాపీలు ఉన్నాయని విలేకరుల సమావేశంలో ఉదయానందన్ రెడ్డి గుర్తు చేశారు. గురువారం జరిగిన సంఘటనలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రవర్తన సమాజానికి తలవొంపులు తెచ్చే విధంగా ఉందని.. అమ్మవారు రాకముందే కొబ్బరికాయ కొట్టడానికి కుటుంబంతో సహా ఒక ఎమ్మెల్యే అమ్మవారు గద్దెల మీదకు వెళ్లి నానా రభస చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. శాంతి భద్రతలను చూస్తున్న జిల్లా స్థాయి పోలీస్ అధికారిని కులం పేరుతో దూషించడం రాష్ట్రంలో కేవలం ఒక్క కౌశిక్ రెడ్డికే చెల్లుతుందని ఆయన వ్యాఖ్యానించారు. తాము ఏనాడు కూడా ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తుంటామని... ప్రజలకు జవాబుదారీగా ఉంటామని... సొంత భూమిలో.. సొంత ఖర్చులతో అతిపెద్ద జనజాతరను భుజాలకు ఎత్తుకున్న తాము గొడవలు జరగాలని కోరుకుంటామా? అని ఉదయ్ నందన్ రెడ్డి ప్రశ్నించారు. ఎవరు ఎన్ని "కలరింగ్ లు"ఇచ్చుకున్నప్పటికీ నియోజకవర్గ ప్రజలు... జిల్లా ప్రజలతోపాటు రాష్ట్రమంతా ప్రతి ఒక్కరి వైఖరిని నిషితంగా పరిశీలిస్తూనే ఉంటారని.. ఈ విషయాన్ని విస్మరించడం అంటే పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగుతూ.. తనను ఎవరూ చూడడం లేదని అనుకున్న సామెతను గుర్తు చేస్తుందని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా వ్యక్తులు ఈరోజు ఉంటారు... రేపు నిష్క్రమిస్తారు.. కానీ వ్యవస్థలు శాశ్వతంగా ఉంటాయని... ఈ కోణంలోనే ఆలోచించి రానున్న తరాలకు ఉపయోగపడే విధంగా వీణవంక మండల కేంద్రంలో తమ ఆధ్వర్యంలో 50 ఏళ్లుగా నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరను మినీ మేడారం తరహాలో తీర్చిదిద్దాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని... రానున్న రోజులలో తమ ఆలోచనకు కార్యరూపం ఇస్తామని ఆయన ప్రకటించారు. ఈ పర్యాయం ఇతర రాష్ట్రాల నుండి కూడా వీణవంక జాతరకు భక్తజనులు తరలిరావడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. వీణవంక మండల కేంద్రంలో ఈ పర్యాయం సమ్మక్క సారలమ్మ జాతర విజయవంతంగా జరగడానికి సహకరించిన మండల ప్రజలకు.. అభిమానులకు.. మహిళా తల్లులకు... విద్యార్థిని విద్యార్థులకు... వ్యవసాయదారులకు ఉదయ్ నందన్ రెడ్డి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.

# పెబ్బేరు 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బూసిరెడ్డి శివ ప్రసాద్ రెడ్డి నామినేషన్ దాఖలు

**వనపర్తి బ్యూరో సిటీ టైమ్స్ జనవరి30**

వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 8 వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా బుసిరెడ్డి శివప్రసాద్ రెడ్డి శుక్రవారం తన నామినేషన్ ను దాఖలు చేశారు . 8 వ వార్డు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వార్డులో నెలకొన్న సమస్యలను స్థానికంగా ఉండి పరిష్కరించేందుకు పని చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వార్డు ప్రజలు ఓటర్లు తనపై నమ్మకం ఉంచి గెలిపించాలనీ 8 వ వార్డు ఓటర్లకు శివ ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు.

# తొర్రూరు మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగురవేస్తాం

**మహబూబాబాద్ జిల్లా (తొర్రూర్ )సిటీ టైమ్స్ 31:-**

తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించి తొర్రూరు మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగురవేస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ధీమా వ్యక్తంచేశారు.ఈరోజు తొర్రూరు పట్టణంలో స్థానిక పెట్రోల్ బంక్ సెంటర్ నుంచి మున్సిపాలిటీ వరకు బీజేపీ అభ్యర్థులతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో ధేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచంలోని అగ్ర ధేశాల సరసన నిలిచింది అని , తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి పై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సవతి తల్లి ప్రేమ ను చూపెట్టాయని ఈరెండు పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదు అని, తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి కేవలం బీజేపీ తోనే సాధ్యం అవుతుంది అని, తొర్రూరు మున్సిపాలిటీ ప్రజలు బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల ఇంఛార్జి పాకనాటి దామోదర్ రెడ్డి,సహా ఇంఛార్జి జలగం రంజిత్, రాష్ట్ర నాయకులు బండి సాంబయ్య, దేవేందర్ రెడ్డి,బీజేపీ తొర్రూరు మున్సిపాలిటీ అద్యక్షుడు పైండ్ల రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా మాజీ కార్యదర్శి కొలుపుల శంకర్,పూసాల శ్రీమాన్,అలిసేరి రవిబాబు,మంగళపల్లి యాకయ్య,నడిగడ్డ సందీప్, నూనె అనిల్, ధరావత్ శ్రీనివాస్,వడ్లకొండ రవి, భాస్కరాచారి,రాపాక ప్రశాంత్,కాగు నవీన్,విజయ్ కుమార్,



నూకల నవీన్,గంధం రాజు, పెండ్యాల గణేష్,సాయి ముకేష్, మెండీస్,రాజకుమార్,భరత్, ఇస్మాయిల్, శ్రీనాథ్,తేజస్, జలగం రవి,హరీష్, సంతోష్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక ఘటనపై క్షమాపణ చెప్పిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**హుజరాబాద్ జనవరి 31**
**సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**

హుజురాబాద్ నియోజకవర్గంలో గురువారం రోజంతా స్థానిక ఎమ్మెల్యే పార్టీ కౌశిక్ రెడ్డి కి.. పోలీస్ అధికారులకు మధ్య జరిగిన హైడ్రామా విషయంలో ఒక మెట్టు దిగి వచ్చి శుక్రవారం కౌశిక్ రెడ్డి క్షమాపణలు చెప్పడంతో పాటు ఈ వివాదం ఇంతటితో ముగించాలని విజ్ఞప్తి చేశారు. వీణవంక మండల కేంద్రంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒక పర్యాయం జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు ఈ పర్యాయం కూడా యూటీవీ అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి ఆధ్వర్యంలో కనివిని ఎరుగని రీతిలో ఏర్పాట్లు జరిగాయి. ఈ సంవత్సరం జరిగే ఉత్సవాలను ఉదయానంద్ రెడ్డి కుటుంబం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎందుకంటే 1976 నుండి వీణవంక మండల కేంద్రంలో తన తాతలు.. తండ్రి కాలం నాటి నుండి ఈ జాతర క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతున్నదని.. ప్రస్తుతం జరిగే జాతర 50 ఏళ్ల చరిత్రలో 25వ జాతరగా గుర్తింపును సంతరించుకుంటున్న నేపథ్యంలో ఈసారి నభూతో నా భవిష్యత్తు అన్న రీతిలో జరపాలని నిర్ణయించుకొని వేలాది మంది భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేశామని జాతరకు ముందే ఉదయ్ నందన్ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించిన విషయం తెలిసిందే. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్వయంగా ఉదయ్ నందన్ రెడ్డికి దగ్గర బంధువు కావడం.. కౌశిక్ ది కూడా వీణవంక మండల కేంద్రమే కావడంతో అసలు రాజకీయం ఇక్కడే బుసలు కొట్టింది. ఉదయ్ నందన్ రెడ్డి వర్గానికి.. కౌశిక్ రెడ్డి వర్గానికి చాలా ఏళ్లుగా వైరం నెలకొన్న విషయం కూడా పాఠకులకు విధితమే. తమ సొంత స్థలంలో సమ్మక్క సారలమ్మ జాతరను రెండు సంవత్సరాలకు ఒక పర్యాయం జరుపుతున్నామని.. 2022లో కూడా కౌశిక్ రెడ్డి వల్ల ఇబ్బందులు ఎదురుకాగా.. తాము కోర్టుకు వెళ్లి పిటిషన్ దాఖలు చేశామని.. కోర్టు తమకు అనుకూలంగా తీర్పును ఇచ్చిందని... కోర్టు కాపీ కూడా ప్రస్తుతం తమ దగ్గర ఉందని ఉదయ్ నందన్ రెడ్డి రెండు రోజుల క్రితం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా గురువారం హుజరాబాద్ నుండి కుటుంబ సభ్యులతో కలిసి వీణవంకకు వెళ్లి అక్కడి జాతరలో పాల్గొనాలని కౌశిక్ రెడ్డి ప్రయత్నించగా.. గొడవ జరుగుతుందని ముందే గ్రహించిన పోలీస్ యంత్రాంగం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలోనే ఆయనను నిర్బంధించే ప్రయత్నం చేశారు. కూతవేటు దూరంలోనే ఉన్న వరంగల్ కరీంనగర్ హైవేపై ఎమ్మెల్యే తన కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా నిర్వహించి రాస్తారోకో చేయడంతో వాహన రాకపోకలు నిలిచిపోయి ప్రయాణికులకు జాతరకు



వెళ్లే భక్తులకు తీవ్ర అసౌకర్యం ఏర్పడింది. పోలీసు అధికారులు తీవ్రంగా ప్రయత్నించిన మీదట ఎమ్మెల్యే నిరసనను విరమించి క్యాంపు కార్యాలయంలోకి వెళ్లిపోయారు. మళ్లీ సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి వీణవంకకు వెళ్లడం.. అమ్మవారు గద్దె మీదకు రాకముందే కొబ్బరికాయ కొట్టడానికి ప్రయత్నించడం వంటి చర్యలకు దిగడంతో పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయబోగా ఇరువురి గ్రూపుల మధ్య తీవ్రంగా తోపులాట జరిగిందని ఉదయ నందన్ రెడ్డి శుక్రవారం ఉదయం జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. శాసనసభ్యులుగా ఒక హోదాలో ఉన్న వ్యక్తి విధులు నిర్వహిస్తున్న పోలీస్ శాఖకు చెందిన ఉద్యోగులను ఎలా పడితే అలాగా తిట్టడం.. జిల్లాస్థాయి అధికారిని కులం పేరుతో దూషించడం వంటి చర్యలకు కౌశిక్ రెడ్డి దిగజారడం ఎంతవరకు సమంజసమో హుజరాబాద్ నియోజకవర్గ ప్రజలు ఆలోచించాలని ఉదయినందన్ రెడ్డి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. వీణవంక మండల కేంద్రంలో ఈ పర్యాయం గతంలో ఎన్నడూ లేనివిధంగా సమ్మక్క సారలమ్మ జాతర గ్రాండ్ సక్సెస్ కావడం... అలా జరగడాన్ని జీర్ణించుకోలేని కౌశిక్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు తెరతీసారని ఉదయ నందన్ రెడ్డి ఆరోపించారు. కౌశిక్ రెడ్డి ఈ విధంగా ప్రవర్తిస్తాడని ముందే గ్రహించిన తాము టిఆర్ఎస్ పార్టీకి చెందిన అగ్రనేతులందరికీ నాలుగైదు రోజుల క్రితమే తెలియజేయడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదిలా ఉండగా గురువారం జరిగిన అనూహ్య సంఘటన సందర్భంగా ఉద్రిక్త వాతావరణం లో తాను నోరు జారి అనరాని ఒక మాట అనడం జరిగిందని.. కావాలని మాత్రం తాను అలా వ్యాఖ్యానించలేదని... పోలీస్ శాఖకు చెందిన ఉద్యోగులు అంటే తనకు ఎంతో అభిమానం అని.. జరిగిన విషయానికి చింతిస్తూ క్షమాపణ చెబుతున్నాని.. ఈ విషయం ఇంతటితో ముగించాలని కౌశిక్ రెడ్డి పత్రికాముఖంగా విజ్ఞప్తి చేశారు.

# పిచ్చికుక్కల బెడద నుండి ప్రజలను కాపాడండి

**కొత్తకోట సిటీ టైమ్స్ జనవరి 30:**

కొత్తకోట మున్సిపల్ పరిధిలో పిచ్చి కుక్కల దాడులు ఎక్కువతున్నాయి.. వీటిపై గతంలో కూడా కమిషనర్ కు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.. అయినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో నేడు మళ్ళీ శుక్రవారం రోజు బైకుపై వెళ్తున్న ఒక అమ్మాయికి కుక్కలు అడ్డం రావడంతో కిందపడి గాయాలు తగిలాయి ఇప్పటికైనా కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డ్ లలో ఉన్న పిచ్చి కుక్కలను బంధించి వేరే దూర ప్రాంతాలకు తీసుకెళ్లాల్సిందిగా కమిషనర్ ను కోరడమైనది.ఈ కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు ముంత సత్యం యాదవ్, మెగా రెడ్డి, తెలంగాణ సీనియర్ ఉద్యమ నాయకులు బాబా, మాల్వి వహాబ్ సాబ్, మాజీ వార్డ్ నెంబర్ రాజు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానపార్టీలకు కొరకరాన్ని కొయ్యగా తయారైన "విశ్వం"!

**"విశ్వానికి"గాలంవేస్తున్న వివిధ పార్టీల అగ్ర నేతలు?**
**మెజారిటీ డివిజన్ లలో గెలుపు గుర్రాలకు సీట్లు ఇవ్వండి!**
**అలా ఇస్తేనే మద్దతిచ్చి గెలిపిస్తా : హుజురాబాద్ పర్యటనలో "విశ్వం"వెల్లడి**

**హుజురాబాద్ జనవరి 31**
**సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**

కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పదవిని దక్కించుకోవడానికి కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ వంటి ప్రధాన పార్టీలు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. మేయర్ స్థానాన్ని ఈ పర్యాయం బిసి జనరల్ కు కేటాయించడంతో ఆవర్గాల ఓట్ల కోసం ప్రధాన పార్టీల నేతలు అంతర్గత చర్చలకు "తెర"తీసినట్లు సమాచారం. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో 66 డివిజన్లు ఉండగా.. ఇందులో 34 డివిజన్లు కైవసం చేసుకున్న పార్టీకి మేయర్ పీఠం దక్కనుంది.ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే ఏ ఒక్క పార్టీ సింగిల్ మెజారిటీ సాధించి ఒంటరిగా మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునే స్థితిలో లేవని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పర్యాయం ఇండిపెండెంట్ అభ్యర్థులుగా గెలిచిన వారి పాత్ర మేయర్ ఎన్నికలో కీలకం అయ్యే అవకాశం ఉన్నట్లు పొలిటికల్ సర్కిల్ లో చర్చ జరుగుతున్నది. ఏ ఒక్క ప్రధాన పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఈ కార్పొరేషన్ ఎన్నికలలో రాకపోవచ్చునని భావిస్తున్నారు. ఇండిపెండెంట్ లతోపాటు ఎంఐఎం పార్టీ తరఫున గెలిచే కొంతమంది కార్పొరేటర్ల పాత్ర కూడా కీలకమయ్యే అవకాశాలు కనబడుతున్నాయి. మరో వారం పది రోజులలో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికలలో కరీంనగర్ పట్టణ బీసీ ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గుచూపుతారో అర్థం కావడం లేదు. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితులలో "ఉరుమల్ల విశ్వం"అనే బిసి ఉద్యమకారుడిపై ప్రధాన పార్టీలు తమ దృష్టిని కేంద్రీకరించినట్లు తెలుస్తోంది.

**ఇంతకు ఎవరీ "విశ్వం"?**

ఉరుమల్ల విశ్వంలో మచ్చిక చేసుకోవడం ద్వారా ఈ కార్పొరేషన్ ఎన్నికలలో రాజకీయంగా లబ్ధి పొందాలని ప్రధాన పార్టీలు తెరచాటుగా ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. గత దశాబ్ద కాలంగా ఓట్ల రాజకీయాలతో సంబంధం లేకుండా సమాజంలో ఉన్నటువంటి 157 బీసీ కులాల హక్కుల కోసం.. వారి ప్రయోజనాల కోసం ఒంటరి పోరాటం చేస్తున్న ఉరుమళ్ళ విశ్వం కరీంనగర్ పట్టణంలోనే కాకుండా.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే బీసీ వర్గాలపై గట్టిపట్టును సాధించినట్లు అనేక ఉదాహరణలను పరిశీలించినట్లయితే అవగతం అవుతుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు సంవత్సరాలుగా ప్రధాన రాజకీయ పక్షాలన్నీ బీసీ నినాదం చుట్టూ పరిభ్రమిస్తున్న విషయం తెలిసిందే. ఈ పరిస్థితి ఎక్కడి వరకు వెళ్లిందంటే ముఖ్యమంత్రి పదవిని వెనకబడిన తరగతుల వర్గాల వారికే కేటాయించాలంటూ అటు కాంగ్రెస్ లో.. ఇటు బిజెపిలో డిమాండ్ పెరుగుతూ వస్తోంది. ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీలో బిసి నినాదం అంతర్గతంగా చర్చల్లో ఉన్నప్పటికీ పార్టీ అధినేతకు తెలియకుండా ఆ పార్టీకి చెందిన సీనియర్ నేతలు ఒకవైపు జాగ్రత్త పడుతూనే మరోవైపు తమ డిమాండ్ నెరవేరితే బాగుండుననే ఆలోచనలు ఉన్నట్లు సమాచారం. ఈ విధంగా రాష్ట్రంలోనే కాకుండా రాజకీయంగా చైతన్యవంతమైన కరీంనగర్ జిల్లా ప్రతి ఉద్యమానికి ఊపిరి పోసిన గడ్డగా ఖ్యాతి గడిచింది. ఈ పరంపర లోనే బిసి ఉద్యమాలకు కూడా కరీంనగర్ గడ్డ తీసిపోని విధంగా తన వంతు పాత్రను క్రియాశీలకంగా పోషిస్తుంది. బిసి ఉద్యమం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వ్యాప్తి చెందడానికి ఉరుమల్ల విశ్వం రెండు సంవత్సరాల క్రితమే బీజం వేశారు. బీసీ రాజ్యాధికార సభ... బీసీల యువ చైతన్య సదస్సు... వెనుకబడిన వర్గాలతో ములాఖత్... గల్ఫ్ గోష వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా బీసీ వర్గాలను చైతన్యవంతం వైపు మళ్ళించడంలో విశ్వం చాలా మేరకు సఫలీకృతమైనట్లు జిల్లాలో చర్చ జరుగుతోంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే 2025 సెప్టెంబర్ లో కరీంనగర్ నడిబొడ్డున ఉరుమల్ల విశ్వం సారధ్యంలో జరిగిన బిసి రాజ్యాధికార నభూతో నా భవిష్యత్తు అనే రీతిలో జరగడం... ఇంటలిజెన్స్ వర్గాల నుండి ఈ సభ వెనుక ఎవరెవరి హస్తం ఉన్నదో తెలుసుకునే ప్రయత్నం చేయడం బీసీ మేధావులలో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. కొన్ని సంవత్సరాల క్రితం పరిస్థితులను గుర్తుకు తెచ్చుకున్నట్లయితే ఆ రోజుల్లో వంద... రెండు వందల మందితో బీసీల సభలు సమావేశాలు జరిగేవని... ప్రస్తుతం కరీంనగర్ జిల్లాలో బీసీలకు సంబంధించిన ఎలాంటి సభ తలపెట్టిన ను వేల సంఖ్యలో పార్టీలకు అతీతంగా బీసీలు తరలిరావడాని కి బట్టి చూస్తే ఈ వర్గాలలో ఎంతటి మార్పు వచ్చిందో గమనించవచ్చునని ఇటీవల పదవి విరమణ చేసిన బీసీ కమ్యూనిటీకి చెందిన ఒక ప్రొఫెసర్ వ్యాఖ్యానించడం. వేలాది మంది బీసీలు... మేధావులు తరలివచ్చిన సెప్టెంబర్ 14 నాటి బిసి రాజ్యాధికార



సభ మాదిరిగానే త్వరలోనే కరీంనగర్ గడ్డపై లక్ష మంది మహిళలతో భారీ సభను నిర్వహించడానికి కార్యాచరణను రూపొందిస్తున్నామని.. రాజకీయాలకు సంబంధం లేకుండా జరిగే ఈ సభతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహిళలను జాగృతం చేయాలని సంకల్పించినట్లు బిసి ఉద్యమకారుడు ఉరుమళ్ళ విశ్వం శుక్రవారం ఇండియాకు తెలిపారు. బిసి రాజ్యాధికార సభ ద్వారా జిల్లా వ్యాప్తంగా బిసిలలో వెల్లి విరిసిన చైతన్యం రేపటి కార్పొరేషన్ ఎన్నికలలో ఏ పార్టీకి అనుకూలంగా పనిచేస్తుందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. అలాగే గత అక్టోబర్ 24 వ తేదీన ఐదారు వేల మందితో నిర్వహించిన బీసీ యువతీ యువకుల "యువచైతన్య" సదస్సు బీసీ కమ్యూనిటీ లో బలంగా నాటుకుపోయింది. ఈ విధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బీసీ కమ్యూనిటీ పై గట్టి పట్టు సాధించిన విశ్వం ఇంతకుముందు పది పదిహేను సంవత్సరాల పాటు విద్యాసంస్థలను నిర్వహించడం ద్వారా వేలాదిమంది శిష్యులతో.. వారి తల్లిదండ్రులతో.. సమీప బంధువులతో నేటికీ నిత్య సంబంధాలను కొనసాగిస్తుండడం ఆయనకు "ప్లస్"పాయింట్ గా అదనపు బలాన్నిస్తోంది. గతంలో ఎల్. రమణ.. గంగుల కమలాకర్ బట్టి అనేక మంది నేతలు బీసీ నినాదంతో రాజకీయాలు చేయడం ద్వారా ఆ వర్గాలకు లబ్ధి చేకూరిందో.. లేదో కానీ బీసీ నినాదం వల్ల వారు మాత్రం రాజకీయంగా అనేక పదవులను అనుభవించడమే కాకుండా ఆర్థికంగా నిలదొక్కుకున్న పరిస్థితులను ఈ ప్రాంత బీసీ మేధావులు ప్రతి సందర్భంలో గతాన్ని గుర్తు చేస్తూ ఉంటారు. కాగా బీసీ నినాదాన్ని ఆయుధంగా చేసుకొని పోరాడుతున్న విషయం కరీంనగర్ జిల్లా సరిహద్దులను దాటి రాష్ట్రంలో వివిధ పార్టీలకు చెందిన బీసీ అగ్ర నేతలతో... మేధావులతో నిత్యం సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తూ ఇకముందు కూడా తాను చేయబోయే ఉద్యమాలకు ప్రత్యక్షంగానో... పరోక్షంగానో మద్దతు ఇవ్వాలంటూ వారిని కోరుతున్నారు.

**గెలిచే డివిజన్లను బీసీలకే ఇస్తేనే దగ్గరుండి గెలిపిస్తా!**

బీసీ ఉద్యమాలలో అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ బీసీ కార్డును ఉపయోగించి తాను ఏనాడు లబ్ధి పొందలేదని.. కనీసం కార్పొరేటర్ గా కూడా పోటీ చేయలేదని పేర్కొంటూ తాజాగా జరిగే కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికలలో కచ్చితంగా గెలిచే స్థానాలను గుర్తించి మెజారిటీ స్థానాలను బీసీ వర్గాలకు కేటాయించినట్లయితే తాను పూర్తి మద్దతు ఇవ్వడమే కాకుండా వారు గెలుపు కోసం దగ్గరుండి పనిచేస్తానని ఉద్యమ నేత ఉరుమల్ల విశ్వం వెల్లడించారు. తాను ఏ పార్టీతో సంబంధం లేకుండా బిసి ఎజెండాతోనే ముందుకు సాగుతానని... ఏ పార్టీ గెలిచే స్థానాలను బీసీలకు ఎక్కువ శాతం కేటాయిస్తుందో ఆ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. రానున్న రోజులలో బీసీ జనరల్... బిసి మహిళ స్థానాలలోనే కాకుండా జనరల్స్ కు కేటాయించిన స్థానాలలో కూడా బీసీలు పోటీ చేయవలసిన పరిస్థితులు ఏర్పడాలని కోరుకుంటున్నట్లు విశ్వం తెలిపారు. కరీంనగర్ మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవాలంటే ముందుగా విశ్వం మద్దతు పొందడమే తమ ముందున్న కర్తవ్యమనీ ప్రధాన పార్టీలన్నీ ఇదే ఆలోచన చేస్తున్న విషయం ఇప్పటికే వంశీ దృష్టికి వచ్చినట్లు తెలిసింది. తాను రాజకీయ లక్ష్యంతో అడిగిందే తడవుగా ఏ పార్టీకి మద్దతు తెలిపే ప్రసక్తేలేదని.. ముందుగా గెలిచే స్థానాలలో ఎక్కువమంది బీసీలను బరిలోకి దింపడానికి నిర్ణయం తీసుకొని.. తమ నిర్ణయాన్ని ఆచరణలో అమలు చేసిన పార్టీల అభ్యర్థుల విజయం కోసం తాను పనిచేస్తానని ఈ సందర్భంగా విశ్వం వెల్లడించారు. తాను ఏకపక్ష నిర్ణయాలను తీసుకొని... బీసీ మేధావులతో.. విద్యావేత్తలతో సంప్రదింపులు జరుపుకున్న తర్వాతనే 66 డివిజన్లలో పోటీ చేస్తున్న కార్పొరేటర్ లను గుర్తించి ఎవరికి మద్దతు ఇవ్వాలో రెండు మూడు రోజులలో ఒక నిర్ణయం తీసుకుంటామని ఆయన ప్రకటించారు. ఏది ఏమైనా ఈ పర్యాయం కరీంనగర్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి ప్రధాన పార్టీల మధ్య హోరాహోరి పోరు జరిగే అవకాశాలు కనబడుతున్నాయి. ఈ పోరులో విశ్వం పాత్ర కూడా కీలకంగా ఉండే అవకాశం ఉన్నట్లు రాజకీయ పరిశీలకు అభిప్రాయపడుతున్నారు.